303079

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

Phone No. 6332

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 10

విజయవాడ, బుధవారం 10—4—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై.	విజంటుద్వారా రు. పై.
1 సంవత్సరము	51—00	44—00
6 నెలలు	25—50	22—00
3 నెలలు	12—75	11—00
1 నెల	4—25	3—75

మేనేజరు, ఆంధ్రపత్రిక.

2 నెలల్లో 450 చిన్న తరహా నీటిపథకాల పూర్తి

రూ 180 లక్షల వ్యయం: 192 వేల ఎకరాలకు నీటి సప్లయి

సిద్ధారెడ్డి వెల్లడి: 1969 మార్చిలోగా మరో 40 పథకాల అమలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 9:

జూన్ మాసం లోపల 192 వేల ఎకరాలకు లాభంచేటట్లు 180 లక్షల రూపాయలు వెచ్చించి నాలుగువందల యాభై చిన్న నీటి వనరుల పథకాలను రాష్ట్రప్రభుత్వం సంపూర్తి చేయదలచిందని నీటిపారుదలశాఖా మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి ఇవ్వాళ 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి తెలియజేశారు.

ఈ పథకాలకు మొత్తం మూడు కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడిందని అందులో సగంపైగా ఇది వరకే ఖర్చు పెట్టబడినదని ఆయన అన్నారు.

1969 మార్చి నెలాఖరులోగా మరో 40 పథకాలకు 160 లక్షల రూపాయలు వెచ్చించి మరో 2 లక్షల ఎకరాలను సాగులోకి తేవడం జరుగుతుందని శ్రీ సిద్ధారెడ్డి అన్నారు.

మధ్యరకం నీటి వనరులలో యీ జూన్ లోపల లంకసాగర్(ఖమ్మంజిల్లా)వరహ(వైజాగ్ జిల్లా) క్రింద మూడు వేల ఎకరాలు సాగులోకి తాగలవని మంత్రి అన్నారు. ఇది గాక ప్రాజెక్టులు పూర్తి అయి కాలువల త్రవ్వకాలలో వున్న నల్లవాగు, పంపా, లఖనపూర్, కోటిపల్లి ప్రాజెక్టుల క్రింద మరో 12 వేల ఎకరాలు సాగులోకి వస్తాయని శ్రీ సిద్ధారెడ్డి అన్నారు.

—:o:—

విజయవాడలో నిషేధాజ్ఞ

8 వ తేదీ నుంచి 17 వరకూ అమలు

విజయవాడ, ఏప్రిల్ 9 హోటళ్లలోనికు బండాళ్లు ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన ఆందోళనలో సంఘ వ్యతిరేకులు చేరే అవకాశం ఉన్నందున, అలాదువల్ల శాంతికి భంగం కలిగే ప్రమాదం ఉన్నందున ముందుగా అనుమతి పొందకుండా ప్రూరేగింపులు, ప్రదర్శనలు, సభలు జరపడానికి వీలులేకుండా పోలీస్ చట్టం 30 (2) క్రింద ఏప్రిల్ 8 నుండి 17 వరకు విజయవాడలో నిషేధాజ్ఞ అమలు జరుపుతున్నట్టు డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు తెలియజేస్తున్నారు.

మద్రాసు, ఏప్రిల్ 9 మద్రాసు, చెంగల్పట్టు ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి శాసనసభ్యులు కె. అరివళగన్ (డి. ఎం. కె) అకాల మృతి చెందారు

అగ్ని ప్రమాదంలో 8 మంది పిల్లలమృతి

డార్జిలింగ్ సమీపంలో దుర్ఘటన

డార్జిలింగ్, ఏప్రిల్ 9: ఇవ్వటికి 15 మైళ్ళదూరంలోగల ముంగ్‌పోలో గత రాత్రి ఒక యింటికి నిప్పుఅంటుకొనగా 8 మంది పిల్లలు మంటలో కాలి మరణించారు.

ఒక పెట్రోలు శకటానికి సమీపంలో ఒక గ్యాస్‌దీప అంటిస్తుండగా మంటలులేచి రెండంతస్తుల చెక్కయిల్లు తగులబడిపోయినట్లు డార్జిలింగ్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎ. పి. ముఖర్జీ యు. ఎన్. ఐ. విలేఖరికి చెప్పారు. మంటలు లేవగానే పెద్దవాళ్ళందరూ బయటకు పరుగెత్తారట. నిద్రపోతున్న పసి పిల్లలు మంటలో కాలిపోయారు. అగ్నిమాపక దళాలు వచ్చి మంటలు ఆర్పి వేశాయి.

—:o:—

నీగ్రోల సమస్యల పరిష్కార చర్యలు

కాంగ్రెస్‌లో కొందరి వ్యతిరేకతమూలంగా విరమణ: జాన్సన్ ప్రకటన వాయిదా

న్యూయార్క్, ఏప్రిల్ 9:

అమెరికా కాంగ్రెసు ఉభయ సభల సంయుక్త సమావేశంలో తాను చేయవలసి వున్న ప్రసంగాన్ని అధ్యక్షుడు జాన్సన్ వాయిదా వేసుకున్నందున నీగ్రోలపట్ల వివక్ష, దారిద్ర్యం సమస్యల పరిష్కారానికి గైకొనదగు చర్యలకు గల అవకాశాలు నేడు సన్నగిలినట్లు కనిపిస్తున్నదని పి. టి. ఐ. విలేఖరి సి. రాఘవన్ వ్రాస్తున్నాడు.

జాన్సన్ తాను ఎప్పుడు ప్రసంగించదలచినది కూడా ప్రకటించలేదు. జాన్సన్ స్వయానే కాంగ్రెస్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించవలసి వున్నది. కాని లూథర్ కింగ్ అంత క్రియల దృష్ట్యా ఈ సమావేశాన్ని వాయిదా వేయబడింది.

నీగ్రోలకు హక్కులిచ్చేవిషయంలో మరుపులేని చర్యలేవీతీసుకోనరాదని కాంగ్రెసుసభ్యుల నుంచి తీవ్రమైన వత్తిడి వచ్చినదని అనధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

జాన్సన్ ప్రసంగానికి తేదీ నిర్ణయం కాలేదని, ఈస్టర్ పండగ అనంతరం కాంగ్రెసు మళ్ళీ సమావేశమైనప్పుడే ఈ విషయం పరిశీలించ బడగలదని సెనేట్‌లో మెజారిటీ పక్ష నాయకుడు మైక్‌మాన్స్‌ఫీల్డ్ చెప్పారు,

"నీగ్రోల హక్కుల విషయంలో త్వరపడరాదని నేను భావిస్తున్నాను. దేశంలో ఎటువంటి పరిణామాలు రానున్నవో చేచి చూడాలి. మనం తీసుకోదలచిన చర్యలు సముచితమైనవే నన్న నమ్మకం ముందు కలగాలి" అని మాన్స్‌ఫీల్డ్ పేర్కొన్నారు.

నీగ్రోల సమస్యల పరిష్కారానికి తీసుకునే చర్యలపై జాన్సన్ సోమవారంనాడు కాంగ్రెసు సమావేశంలో ప్రకటిస్తారని గత శుక్రవారం నాడు ప్రకటించబడింది.

దేశమంతటా అల్లర్లు చెలరేగాయి. అల్లర్లలో కొంతమంది నీగ్రోలు మాత్రమే పాల్గొన్నారని, అధిక సంఖ్యాకులకు వాటితో ప్రమేయంలేదని, అందుచేత నీగ్రో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవచ్చునని అధికులు భావిస్తున్నారు. కాని కాంగ్రెస్‌లోని మితవాదుల నుంచి జాన్సన్‌కు తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది.

నీగ్రోల హక్కులపై అధ్యక్షుడు నియమించిన సలహా సంఘం కొన్ని సిఫారసులు చేసింది, ఇవి [illegible] మాత్రమే. అయినప్పటికీ వీటిని కూడా అమలుపరచవీలులేదని కాంగ్రెసులోని మితవాదులు పట్టుపట్టారు.

అమెరికా రెండు ప్రత్యేకభాగాలుగా—తెల్లవాళ్ల జాతులుగా— అసమానత్వంగల సమాజాలుగా చీలిపోతున్నదని పరిశీలక సంఘం హెచ్చరించింది. నీగ్రోల దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి బృహత్తర కార్యక్రమాన్ని అమలు పరచాలని సిఫారసు చేసింది.

ఈ సంఘం నివేదికను చూచి అధ్యక్షుడు జాన్సన్ ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు. కాని నివేదికలోని అంశాలపట్ల ఆయన అసంతృప్తి చెందారు. ఈ విషయాన్ని ఉపాధ్యక్షుడు హంఫ్రీ బహిర్గతం చేస్తూ నివేదికను విమర్శించారు.

వియత్నామ్ యుద్ధం కొనసాగుతున్నంత కాలం, డాలరుకు ప్రమాదస్థితి వున్నంత కాలం, కెర్నర్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా, నీగ్రోల దారిద్ర్యాన్ని నిర్మూలించే కార్యక్రమాలు గల బిల్లుకు కాంగ్రెసు వోటు చేయదని జాన్సన్, ఆయన సన్నిహిత వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

రష్యా-చైనా తీవ్ర విరసన

హాంకాంగ్, ఏప్రిల్ 9: తాష్కెంట్ విమానాశ్రయంలో నిషేధ ప్రాంతాలలో పోటోలు తీశారన్న నేరంపై చైనా వాణిజ్య అధికారిని నంపివేసినందుకు సోవియట్ యూనియన్‌కు చైనా నేడు తీవ్ర నిరసన తెలిపినట్లు పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

రష్యా రాయబార కార్యాలయానికి చైనా విదేశాంగశాఖ నేడు ఒక పత్రాన్ని అందజేసింది. విమానాల తనిఖీలో నిపుణుడైన చెన్—చి—సియాంగ్‌ను రష్యావెళ్లగొట్టినట్లు ఆ పత్రంలో పేర్కొన్నారు.

చైనా నిపుణుడు రష్యాలో ఎన్నడూ పోటోలు తీయలేదని ఆ పత్రంలో పేర్కొన్నారు.

—:o:—

లండన్, ఏప్రిల్ 9 : నిన్న ఇక్కడ జరిగిన విమాన ప్రమాదంలో పైలెట్ ప్రదర్శించిన అద్భుతమైన ప్రతిభ ఫలితంగా 121 మంది ప్రయాణికులు విమానసిబ్బంది ప్రాణాలు కాపాడబడినవి.

కడప జిల్లాలో ఒక వ్యక్తి హత్య

హైదరాబాద్, ఏప్రిల్ 9: కడపజిల్లాలోని రవుతుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు శ్రీ ఐ. వెంకటరెడ్డిని గత ఆదివారం నాడు 13 మంది కలిసి ఖూని చేసినట్లు తెలుస్తున్నది. వర్గ విద్వేషాలవలన యీ సంఘటన జరిగినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్, ఏప్రిల్ 9: పార్వతీపురం ప్రాంతంలోని కొండ ప్రాంతాలలో నిన్న పోలీసులు జరిపిన దాడులలో మరో ఐదుగురిని అరెస్టు చేసి తూటాలు నింపిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.



నేడే దేశోద్ధారక కళా ప్రపూర్ణ కాశీనాధుని నాగేశ్వరరావుగారి 30 వ పుణ్యవర్ధంతి

"దేశోద్ధారకుని దివ్యస్మృతిని చిరస్మరణీయం చెయాలి"

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

ఆంధ్రపత్రిక ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్ 9.

ఆంధ్ర జాతి సర్వతోముఖ వికాసానికి అపారమైన కృషి చేసి స్వరాజ్య సమరములోనూ, స్వరాష్ట్ర సాధనలోనూ మార్గదర్శకులై ఆంధ్రజాతికి ధృవతారగా వెలుగుతున్న పూర్ణపురుషుడు శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావుగారి దివ్యస్మృతిని చిరస్మరణీయం చేసి, ఆంధ్రులు ఆ మహనీయునికి తమ ఋణాన్ని తీర్చుకోనాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం ఆంధ్ర ప్రజలకు దేశోద్ధారకుని వర్ధంత్యుత్సవ సందర్భములో సందేశాలు యిచ్చారు.

వంతులుగారి శతజయంతి ఉత్సవాలు చక్కగా ఆంధ్రులు జరుపుకుని వారి స్మృతిని శాశ్వతము చేసే స్మారక నిర్మాణానికి శతజయంతి ఉత్సవ సంఘము వారు చేసే కృషితో సర్వవిధాలా సహకరించాలని కూడా కోరారు.

ఆంధ్రులకు ఆరాధ్య దైవములైన త్రిమూర్తులలో దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు ఒకరని, స్వరాజ్య సిద్ధికి స్వరాష్ట్ర సాధనకు బద్ధకంకణులై ఆంధ్రపత్రికను" స్థాపించి ఆంధ్రజాతి, ఆంధ్రదేశ సముద్ధరణకు తమ సర్వస్వాన్ని ధారపోసిన మహనీయునికి శాసన మండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య జోహార్లు అర్పించారు.

నాగేశ్వరరావుగారి శతజయంతి వుత్సవాలు కూడా జరపడానికి ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి గారి అధ్యక్షతన శత జయంతి వుత్సవ సంఘాన్ని ఏర్పాటు చేయుటం ఆంధ్రజనావళికి సంతోషకరమనీ, మహాత్ముని దివ్య సందేశాన్ని ఆంధ్రావనికి అందించి ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖ వికాసానికి పాటుబడిన శ్రీపంతులుగారికి శ్రీబ్రహ్మయ్య నివాళులుఅర్పిస్తూ, ఆంధ్రదేశమంతా కూడా రేపు జరుగబోయే 30 వ వర్ధంతి వుత్సవాలు చక్కగా జరుపుకోనాలని అన్నారు. తెలుగు దేశం సర్వ విధాలా సౌభాగ్య సంపదలతో, ధనధాన్య సమృద్ధిగా అభ్యుదయ పథాన పోతున్నదని, అందుకు మార్గదర్శకులు, ప్రధాన కారకులు, ఆంధ్ర జాతిని తీర్చి దిద్దిన నిర్మాత అయిన శ్రీ పంతులుగారికి సమోవాక్కులు సమర్పిస్తున్నామని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

త్యాగమయిన, ఆదర్శయుతమైన ధర్మ మార్గమునందు జీవితముగడిపి, యిహపర లోకంలో పుణ్యము సమర్పించి దేశోద్ధార

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ తానుపిళ్లకు ఘనమైనవీడ్కోలు

హైదరాబాదు, ఏప్రిల్ 9 : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్లై తమపదవిని విరమిస్తున్న సందర్భంగా నేడు యిక్కడి నుంచి విమానంలో తిరువేంద్రంకు బయలు దేరి వెళ్లారు. శ్రీ పిళ్లై ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా నాలుగు నిళ్లు ఉన్నారు.

బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్‌కు ముఖ్యమంత్రి ప్రభృతులు ఘనమైన వీడ్కోలు ఇచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మంత్రులు, శాసనసభ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శాసనమండలి అధ్యక్షులు శ్రీ జి. బ్రహ్మయ్య, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహన్‌రెడ్డి, న్యాయమూర్తులు పలువురు అధికారులు, అనధికారులు విమానాశ్రయంలో శ్రీ తానుపిళ్లకు వీడ్కోలు ఇచ్చారు. ఆయనకు అనేకమంది పూలమాలలు వేశారు.

శ్రీమతి పొన్నమ్మ తానుపిళ్లకు శ్రీమతి రాధమ్మ బ్రహ్మానందరెడ్డి, రెడ్‌క్రాస్ కార్యకర్తలు పూలమాలలు వేశారు. రెడ్‌క్రాస్ సంస్థకు శ్రీమతి తానుపిళ్లై అధ్యక్షురాలు.

గవర్నర్ విమానాశ్రయానికి చేరిన అనంతరం, కారులోనేఉండి, భారత సైనిక విభాగం వారు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విమానాశ్రయంలో ప్రత్యేకంగా నిర్మించిన షామియానావద్దకు వెళ్లగానే, మొదట ముఖ్యమంత్రి పూలమాల వేశారు. తర్వాత గవర్నర్ మంత్రులతోను, అధికారులు, అనధికారులతోను కరచాలనం చేసి, విమానం

(మిగతా 4 వ పేజీలో)

దేశోద్ధారకునిస్మృతిచిహ్నంగ తపాలాబిళ్ల: కేంద్రం పరిశీలన

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్ 9:

దేశోద్ధారక శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారి స్మృతి చిహ్నంగా ఒక తపాలాబిళ్ళ విడుదల విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు నేడిక్కడి తెలియవచ్చింది.

శ్రీ పంతులుగారి స్మృతి చిహ్నంగా ఒక తపాలాబిళ్ళను వేయవలసిందిగా శతజయంతి ఉత్సవ సంఘం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాధం కూడా కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ రామ్‌సుభాగ్ సింగ్‌కు విజ్ఞప్తి చేయగా, ఈ విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు శ్రీ సింగ్ శ్రీ విశ్వనాధంగారికి ప్రత్యుత్తర మిచ్చియున్నారు.

కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం: ఇందిర, మొరార్జీల తిరస్కృతి

న్యూఢిల్లీ ఏప్రిల్ 9:

కేంద్రంలో మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయాలన్న ప్రతిపక్షాల సూచనను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ త్రోసిపుచ్చారు.

కొన్ని నిర్దిష్టలక్ష్యాలకు, విదేశ దురాక్రమణను ఎదుర్కొనడంవంటి అసాధారణ పరిస్థితులలోను మాత్రమే మిశ్రమ మంత్రివర్గాలను ఏర్పాటుచేయడం సమంజసంకాగలదని వీరు అభిప్రాయపడ్డారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిపైకి దేశంలోని అస్థిర పరిస్థితులను అధిగమించడానికి ప్రతిపక్షాలు అప్పుడప్పుడు చేసే సూచనల పైన యు. ఎన్. ఐ. విలేఖరితో యిచ్చిన యింటర్వ్యూలలో మా నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

గత వారంలో ఇద్దుగురు ప్రతిపక్షాల నాయకులను వేసిన ప్రశ్నలన్నీ ప్రధానికి, ఉపప్రధానికి వేశారు. ప్రస్తుత పార్లమెంటరీ విధానంస్థానే అమెరికాలో మాదిరిగా ప్రెసిడెంట్ పద్ధతి పాలనను ఏర్పాటు చేయడంపట్ల శ్రీమతిగాంధి, శ్రీ మొరార్జీ కూడా వ్యతిరేకతను వెల్లడించారు.

వివిధ పార్టీలలోగలవారు తమ పార్టీని గురించి, తమ వ్యక్తిగత ప్రయోజనాలను గురించి కాకుండా జాతిని దేశాన్ని గురించి ఆలోచించినప్పుడే సుస్థిరత ఏర్పడుతుందిగాని పరిపాలనా పద్ధతులవల్ల ఏర్పడదని శ్రీమతి గాంధి చెప్పారు.

భారతదేశంలో ప్రజాస్వామ్య సంస్థలే సహజ సంస్థలనీ, వీటిని పటిష్టం చేసికొనవలోను, సక్రమంగా నిర్వహించుకొనడంలోను దేశభవితవ్యం ఆధారపడి ఉన్నదని శ్రీ మొరార్జీ చెప్పారు.

ఈ నాయకులను అడిగిన ప్రశ్నలు, వారిచ్చిన సమాధానాలు యివి:

ప్రశ్న : గత జనరల్ ఎన్నికల తర్వాత ఏడాదిలోనూ, దేశంలో కలిగిన రాజకీయ పరిణామాలపై మీ అంచనా ఏమిటి ?

శ్రీమతిగాంధి : నివారించవలసిన సంగతులు చాలా జరిగాయి. కాని మొత్తంమీద దేశంలో సుస్థిరత, ఆత్మవిశ్వాసం పెంపొందుతున్నాయి. ఆర్థిక పరిస్థితికూడా మెరుగు అయింది. దీనిప్రభావం రాజకీయాలపై కూడా కొంత ఉంది.

శ్రీ దేశాయ్ : ఈ దేశంలో ప్రజాస్వామ్య విధానం జయప్రదం కావడానికి కొన్నివర్గాల వారు భావించారు. కాని ప్రజలకు ప్రజాస్వామ్య సంస్థలపైగల విశ్వాసాన్నే గత జనరల్ ఎన్నికలు స్పష్టం చేశాయి. కాని పైవర్గాల

(మిగతా 2 వ పేజీలో)

భారత ప్రతిష్టకు సమితిలో క్షీణదశ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:

సమితిలో భారతదేశానికిగల ప్రతిష్ట క్షీణిస్తున్నదనీ, ఇందుకు గల కారణాలపై పూర్తి దర్యాప్తు జరపాలనీ సమితి సర్వసభ్య సమావేశం భారత ప్రతినిధివర్గ సభ్యుడు శ్రీ డి. ఎస్. తివారి చెప్పారు.

సమితి సమావేశం నుంచి తిరిగి వచ్చిన అనంతరం శ్రీ తివారీ ప్రధాన మంత్రికి ఒక నివేదిక పంపుతూ, సమితి సర్వసభ్య సమావేశంపై భారత ప్రతినిధుల ఉపన్యాసాలు ఎలాంటి ప్రభావాన్ని కలిగించలేక పోయాయన్నారు.

ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు.

ఇందుకు కారణాలు ఏమిటో నేను చెప్పలేను; కాని దీనిపై పూర్తి దర్యాప్తు జరగడం ముఖ్యం. సమితిలో మన పూర్వ ప్రతిష్ఠను తిరిగి తీసుకువచ్చే విధానాన్ని ఆలోచించాలి. నేను ఎవరిపైన నిందలు, ఆరోపణలు చేయదలచుకోలేదు కాని యీ నివేదికలో నేను అక్కడ చూసిన యదార్థ పరిస్థితులను వివరించాను."

సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో హత్య వివరాలు:

పరారీ అయిన యువతికై అన్వేషణ!

విజయవాడ, ఏప్రిల్ 9:—

సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన శ్రీ మృత్యుంజయరావు హత్యతో సంబంధమున్నయువతి—కళావతి, ప్రభావతి ఇత్యాదిమారుపేర్లతో తిరుగుతోందని సిఐడిశ్యామసుందర్ విజయవాడపరిశోధకులోకనుగొన్నారు. కాని ఆ యువతిమాత్రంపట్టుబడలేదు. ఈయువతిరూపురేఖలు తెలిసిన గుడివాడ యువకుడు శ్రీబాబూ రాజేంద్రప్రసాద్ వెంకటగిరజా రమణారావును వెంటపెట్టుకొని సిఐడి శ్యామసుందర్ మద్రాసు వెళ్లి హత్య చేయబడిన మృత్యుంజయరావు బస చేసినహోటల్ సువర్ణాలోదిగేరు. బాలాకాలంగా కనిపించని శ్యామసుందర్ చిన్ననాటి ప్రియురాలు అక్కడ రిసెప్షనిస్టుగా కనిపించింది. కానీఆమెనుండి ఎలాంటి సహాయమూ శ్యామసుందర్ పొందలేక పోయాడు.

ఈ హత్య వెనుక పెద్ద ముఠా వున్నట్టు, పరారీ అయిన యువతి ఈ ముఠాకు చెందినదేనని రూఢిగా తెలిసింది. దోపిడీముఠాకు, హోటల్‌కు సంబంధం ఉన్నదనే అనుమానంకూడా ఉంది. ఇయోమయంగావున్న యీ హత్యకేసులో పాంతకులను సిఐడి శ్యామసుందర్ ఎలా పట్టుకున్నాడో చెప్పడంచాలాకష్టం. ఇంతకీఈయువతి ఎవరు ? సిఐడి శ్యామ్ సుందర్—ప్రియురాలా రహస్యాలు ఏమిటి ? ఈముఠా రహస్యాలు ఏమిటి ? ఇవన్నీ గౌరీఆర్ట్స్‌పిక్చర్స్ సమర్పించు 'సర్కార్ ఎక్స్‌ప్రెస్' చిత్రంలోచూడండి. తెలుసుకోండి:

ADVT.

నాన్న: పిల్లల్లారా., పిల్లల్లారా! మీ కేం కావాలి ?

బిస్కెట్లా ? చాకెట్లా ? పకోడీలా ? పాలకోవాలా ? ...'

పిల్లలు : మాకు లవేం వద్దు ' గోల్డ్‌స్పాట్ కావాలి ! ...'

అమ్మ : నాకుకూడా అదే కావాలి !

నిజమే! ఈనాడు అంతా ఇదే మాట! అంతా ఒకే మాట!!

వ్యాపారము

స్టిస్ తయారైన 17 జ్యూయల్ రోమన్ వాచ్‌విక్రయిస్తే 20శాతం కమిషన్‌పొందండి. షరతులకు మరియు శాంపిల్ వాచీకి వ్రాయండి. Japex India (watch) P. B. 1405, (APM — 15) Delhi — 6.

EDUCTIONAL

Account Test Andhra Pradesh Questions / Answers & Summaries are available for Subordinate Officers Parts: I, II: Executive Officers, P. W. D. Zilla Parishad Tests. Postal Tuition also offered. Prospectus Free.

Apply Account Test Institute. Madras — 8

ట్రాన్సిస్టర్

రు 285 విలువ గల జపాన్ మోడల్ డబుల్ స్పీకర్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ మరియు బరీదుక లభించే డెట వివరములకు

Capital Traders (APM) Box 1477, Delhi—6

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్

(భారత ప్రభుత్వమునే స్థాపించబడినది)

పోస్టు బ్యాగ్ నెం. 15, బెంగుళూరు 27

1968 జూలై 1 వ తేదీనుండి బెంగుళూరు యూనివర్సిటీలో ప్రారంభింపబడు (i) ఎం. డి., డిగ్రీ ఇన్ సైకోలాజికల్ మెడిసిన్ (ii) పిహెచ్. డి. డిగ్రీ ఇన్ క్లినికల్ సైకాలజీ మరియు (iii) ఎం ఎస్ డిగ్రీ ఇన్ సైకియాట్రీ సర్టిఫికేట్ కోర్సులలో ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరుచున్నది.

నిర్ణీత దరఖాస్తు ఫారములు, అర్హతల వివరములు, కోర్సుల కాల పరిమితి, ట్యూషన్ ఫీజు, నివాసములు పొందుటకు ఇన్‌స్టిట్యూట్ రిజిస్ట్రార్‌కు స్వంత అడ్రసు వ్రాసి, రు 5 పైసల పోస్టేజి స్టాంపు అంటించిన 23 × 10 సి ఎం ల కవరు పంపి పొందవచ్చును. నిర్ణీత ఫారములో భర్తీ చేసిన దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ 30 ఏప్రిల్ 1968

davp 550(8)/IV/68

శ్రీ సంపి విరూపాక్షేశ్వరస్వామి రథోత్సవము

మరియు ఎడ్లబండలపరుగు కార్యక్రమము

11—4—68 గురువారం

ఉ॥ 9 గంటలకు పశువుల కలయిక

రాత్రి 10 గంటలకు శ్రీ సంపిఎలూపాక్షేశ్వరస్వామి కల్యాణోత్సవము

13—4 68 శనివారం

ఉ॥ 8-30 గంటలకు పశువుల పరుగు ఉద్ఘాటనా సమారంభము బళ్లారి జిల్లాధికారులైన శ్రీ జాఫరోస్మైపుల్లాగారిచే జరుపబడును. ఈ సమారంభమునకు విధాన సభాపతులైన శ్రీ దాసి ఆర్. నాగనగౌడు, హొస్పేట అధ్యక్షత వహింతురు. ఉ॥ 11గంటలకు: శ్రీ సంపిఎలూ పాక్షేశ్వర స్వామి మరియు శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవము మ॥ 3—30 గంటలకు రథోత్సవము.

15-4-68 సోమవారం

ఉ॥ 10 గంటలకు: శ్రీ చక్రతీర్థ కోదండ రామస్వామి రథోత్సవము రాత్రి 9 గంటలకు పుష్కరిణి తీర్థమందు శ్రీ సంపి విరూపాక్షేశ్వరస్వామి తెప్పోత్సవము.

అతి విజృంభణముగా జరుపబడును. ఈ దినములయందు సాంస్కృతిక కార్యక్రమములు నభూ ఏర్పాటు చేయబడినవి.

సూచన : 1. పై కనుపరచిన దినములయందు, శ్రీ విరూపాక్షేశ్వరస్వామిని, శ్రీ కృష్ణదేవరాయలచే నాగబడిన నవరత్న ఖచిత పైబడమర్తనములు కీటింపచేలంకరించబడును.

2. ఎడ్లబండపరుగు, దేవస్థానము యొక్క వెనుకభాగమున, నదీయొడ్డున సమీపమున యుండు, మామిడి తోపునందు జరుగును. పరుగుకువచ్చిన పశువులు కావల్సిన మేతను, ఉచితముగా ఒసగబడును. ఉత్తమమని పరిగణించిన పశువులకు బహుమానంవొసగబడును.

3. తేది 13-4-68 మరి 3 గంటలకు తెండు రథముల ధ్వజములను, బహిరంగముగా దరఖాస్తు చేసి, ఎక్కువ దరఖాస్తుదారునుండి ధ్వజారోహణము చేసిన పిమ్మట, రథోత్సవమును ప్రారంభించబడును.

4. ఎం.ఎస్.ఆర్.టి.సి. వారు యాత్రికుల సౌకర్యమునకుగాను తగు స్పెషలు బస్సులు ఏర్పరచినారు.

కావున భక్తాదులెల్లరు అగమించి శ్రీస్వామి కార్యక్రమములందు పాల్గొని, సహకరించవలెనని కోరుచున్నాము. ఎస్. ఏ. పాటిల్, అసిస్టెంటు కమిషనరు, హొస్పేట.

అప్పటి యిచ్చవచనము

[illegible] ప్రాంతములో [illegible] వార్తగా మొజింగో [illegible] నెలవడలంతట్టు అప్పటికి [illegible] యు: నాంపల్లి, సెంట్రల్ రోడ్డుమార్గం—10.

నౌషధములు

మెర్రోనాల్ (రక్తశుద్ధ మిశ్రమము)

నిల్లరంగు, లాభకరం మచ్చలు, చర్మవ్యాధులు నయగోలుగు. 30 తిక్కలు రు. 6—00 డా.ని.సుబ్బారావు, గాంధీనగరం, విజయవాడ-3

కనబడుటలేదు

చిరంజీవి [illegible] నిసిలంవొలెక్కి, నిన్నుగురించి ఇక్కడ నివారంతటు, ముఖ్యంగా తల్లిదండ్రులు నివారంలో చిక్కి శుష్కిస్తు పోయినారు. వెంటనే తిరిగి వచ్చేయి. నీ కిష్టమైన విధంగా నడుచుకొనవచ్చును. నిన్ను ఎవరూ దండించరు.

జి. లక్ష్మీ నారాయణరెడ్డి 5/64—బి, అనంతపురం.

సవరణ

7—4—68 ఆంధ్రపత్రిక రెండవ పేజీలో గల యలమర్రు గ్రామ సంచాయతీ రెండవ ప్రకటనలోని 1వ అయిటము: రబ్బిషరోడ్డు పనులు—6కు ఎస్టిమేటు—రు. 6150—00గా సవరించుకొనగలరు. వెల ఒంచవలసిన ధరావతు రు. 315—00.

ప్రకటన

తేది 9—4—1968 నుంచి యీ దిగువ నుదహరించిన వారికి ఆంధ్రపత్రిక దినపత్రిక, పవిత్ర వారపత్రిక, మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మా న్యూస్‌వెండరుగా నియమించడమైనది.

పేరు	ఊరు	జిల్లా
శ్రీ కర్నాళ్ళ శివన్,	సూర్యాపేట,	నల్గొండ.

మేనేజర్, ఆంధ్రపత్రిక

అమ్మకము

తగ్గరవడండి. సువర్ణపకాశము, వరంగల్ తాలూకా, స్టేషను ఘనపురంవద్ద యిప్పుగూడెం పోయేదారిలో 35 యకరముల భూమి అమ్మబడును. ఇందులో ఎర్రా కాలంలో బాలువలన 12 యకలు, వేసవిలో 20 యకలు సాగుబడియేయవచ్చును. ఇందు సాగుబడియగు నాళ్లు యకలు మెట్టభూమిగలదు. 6 మోటలు బావికి 7½ హార్సుపవర్ మోటరుగలదు. కుమ్మరావన్ను, పలయువారు ఈత్రెండివారినింపదించండి. S.రమ్మాతుల్లా,డ్రాయింగ్‌మాస్టరు, Z.P.హైస్కూల్, జనగాము, వరంగల్ జిల్లా.

బాపట్ల మునిసిపాలిటీ

సవరణ నోటీసు

తి. 4—4—68 తేదీన ఆంధ్రపత్రికలో బాపట్ల మునిసిపాలిటీలో ఎడ్వర్టైజ్‌మెంటు నన్నుయొక్క విధిరుపుతేట్లను భాయపర్చుచూ, ప్రచురిత. బడిన నోటిఫికేషన్‌లోని షెడ్యూలులో పొరపాటున నిర్ణయించబడిన రేట్లకంటే ఎక్కువరేట్లు ప్రచురించబడినందున సదరు రేట్లకు యీ దిగువ సవరణ చేయుచు ప్రచురించడమైనది.

షెడ్యూలు

పశువు నెంబరు	పొరపాటుగా ప్రచురించిన రేటు	నిర్ణయించిన రేటు
1	2	3
1.	(ఎ) రు. 18	రు. 6
	(బి) రు. 30	రు. 9
	(సి) రు. 30	రు. 9
2.	(ఎ) రు. 120	రు. 36
	(బి) రు. 120	రు. 36
3.	(ఎ) రు. 240	రు. 60
	(బి) రు. 240	రు. 60
4.	(ఎ) రు. 24	రు. 9
	(బి) రు. 48	రు. 15
	(సి) రు. 24	రు. 6
5.	(ఎ) రు. 48	రు. 12
	(బి) రు. 96	రు. 18
	(సి) రు. 48	రు. 12
6.	(ఎ) రు. 24	రు. 6
	(బి) రు. 48	రు. 15
	(సి) రు. 60	రు. 18
	(డి) రు. 60	రు. 18
7.	(ఎ) రు. 96	రు. 36
	(బి) రు. 120	రు. 36
	(సి) రు. 120	రు. 36
8.	(ఎ) రు. 18	రు. 6
	(బి) రు. 30	రు. 9
	(సి) రు. 30	రు. 9
9.	(ఎ) రు. 9	రు. 3
	(బి) రు. 15	రు. 5
	(సి) రు. 15	రు. 5
10.	రు. 200	రు. 72
11.	(ఎ) రు. 75	రు. 30
	రు. 48	రు. 15
	రు. 36	రు. 12
	(బి) పెద్దపైజు ప్రకటనలు — దామాషా ప్రకారము పెంచిన రేట్లు నిర్ణయించబడును.	

(సం.) యస్. వి సుబ్బారావు,
మునిసిపల్ ఆఫీసు, బాపట్ల, 4—4—68 — కమిషనర్, బాపట్ల మునిసిపాలిటి.

బాల్టిమోర్‌లో తీవ్ర దహనకాండ

పెక్కు నగరాలలో ఆహార పదార్థాలకు లోటు: అదనపు సైన్యాల తరలింపు

న్యూయార్క్, ఏప్రిల్ 9 :

బాల్టిమోర్ నగరంలో నిన్న పెద్దయెత్తున లూటీలు, గృహదహనాలు, కొట్లాటలు జరిగాయి. ఈ నగరంలో గత మూడు రోజుల నుంచి పరుసగా అల్లర్లు రేగుతూనే వున్నాయి. అల్లర్లను అదుపుచేసేందుకు అదనంగా 1900 మంది ఫెడరల్ సైనికులను పంపారు.

షికాగో పౌర హక్కుల ఉద్యమం నాయకుడు డాక్టర్ మార్టిన్ లూథర్‌కింగ్ హత్య కారణంగా అమెరికా అంతటా నిగ్రోలు తిరుగుబాటు జరుపుతున్నారు.

బాల్టిమోర్ నగరంలో చాలా భాగం మంటలతో వ్యాపించిందని, ఇక్కడ అల్లర్ల ఆణచివేతకు 5,500 మంది సైనికులు ఉన్నప్పటికీ ఇంతపెద్ద ఎత్తున దహనకాండ జరిగిందని తెలియ వచ్చింది.

లూటీచేసినట్లు అనుమానించబడినవ్యక్తిని సైనికులు కాల్చివేశారు. ఇంత పెద్దఎత్తున దహనకాండ జరిగిన వెంటనే అదనంగా 1900 మంది సైనికులనుగరానికి పంపారు.

నిగ్రోల తిరుగుబాట్లు జరిగిన నగరాలలో ప్రస్తుతానికి మొత్తం 56 వేల సైన్యాన్ని రంగంలో దింపడం జరిగింది. అమెరికాలో ఇంత వరకు చరిగిన ఏ ఉద్యమం సందర్భంగాను ఇన్ని వేల సైన్యాన్ని రంగంలోకి దింపి ఉండలేదు.

ఇంత వరకు మరణించిన వారిలో నలుగురు నిగ్రోలు ఉన్నారు. 16 వేల మంది గాయపడ్డారు. 10 వేల మందికి పైగా అరెస్టు అయినారు.

చికాగో 11 మంది, వాషింగ్టన్‌లో ఆరుగురు, బాల్టిమోర్‌లో అయిదుగురు, డెట్రాయిట్‌లో ఎనిమిది, మెంఫిస్, మినియాపొలిస్ రెండేసి, తల్లాహాసి, ఫ్లోరిడాలో ఒక్కొక్కరు చొప్పున మరణించారు.

వాషింగ్టన్, చికాగో, బాల్టిమోర్‌లలో డిపార్టుమెంట్ స్టోర్లులను, ఇతర దుకాణాలను లూటీ చేసి దహనకాండ జరిపినందున ఆయా నగరాలకు తీవ్రమైన కొరత ఏర్పడింది.

ప్రభుత్వం అవసరార్థాలను పెద్దఎత్తున ఈ నగరాలకు రవాణా చేసింది.

ఈ మూడు నగరాలలోను సైనిక దళాలు అత్యధిక సంఖ్యలో మోహరించబడ్డాయి.

న్యూయార్క్‌లో అల్లర్లు సద్దు మణిగాయి.

మిల్‌వాకీ నగరంలో 15 వేల మంది నిర్వహించిన సంఘటనలు జరిగాయి.

చికాగో నగరంలో 10 వేల మంది సైనికులు గస్తీ ఉన్నారు. అల్లర్ల ఫలితంగా 300 మంది నిరాశ్రయులైనారు. వీరికి వై. ఎం. సి. ఎ. చర్చులు సాంఘిక సేవా కేంద్రాలలో రక్షణ ఇచ్చారు.

రాజధాని వాషింగ్టన్‌కు అదనంగా 11600 మంది సైనికులను తరలించారు. తమ బలపడిన భవనాల నుంచి ధ్వంసమైన దృశ్యాలు ప్రేక్షకులు కనిపిస్తున్నాయి. నిరాశ్రయులైన వారికి శీఘ్రంగా నివాస కార్యక్రమాలు అమలు పరుస్తున్నారు.

నిన్న అనేక నగరాలలో కింగ్ సంస్మరణ సభలు, ప్రదర్శనలు, ప్రార్థనలు జరుగుతూ జరిగాయి.

దేశ మంతటా నిగ్రోలకు పోలీసులకు సంఘర్షణలు జరిగాయి.

ఉత్తర కరోలినా రాష్ట్రంలోని విల్మింగ్టన్‌లో గెరిల్లా పద్ధతిలో పోరాటం జరుగుతోందని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

—:o:—

అసియా దేశాల్లో ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మే నెల 19 నుంచి 20 వరకు సింగపూర్‌లోను, 21 నుంచి 26 వరకు ఆస్ట్రేలియాలోను, 27 నుంచి 28 వరకు న్యూజిలాండ్‌లోను, 29 నుంచి 31 వరకు మలేసియాలోను పర్యటించ గలరని నేడు అధికార ప్రకటన జరిగింది.

న్యూజిలాండ్ ప్రధాని శ్రీ కీత్ హాలీ చెబార్ నిన్న వెల్లింగ్టన్‌లో భారత ప్రధాని తమ దేశంలో పర్యటిస్తారని ప్రకటించారు. ఆమెకు హృదయ పూర్వక స్వాగతం లభించ గలదని చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధీ గత జనవరిలోనే న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలను సందర్శించ దలచారు. కాని ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్ హోల్ట్ హఠాన్మరణంవల్ల ఈ పర్యటనవాయిదా పడింది.

మలేసియా విదేశాంగశాఖవారు కూడా భారత ప్రధాని పర్యటన వార్తను కోలాలంపూర్‌లో ప్రకటించారు. 1971లో బ్రిటిషు రక్షణ బలాల ఉప సంహరణతో సింగపూర్ మహా సముద్రంలో రక్షణ ఏర్పాట్లను సమస్యలను గురించి భారత ప్రధాని ఈ పర్యటనలో ఆయా దేశాల ప్రధానులతో చర్చించ గలరని కోలాలంపూర్‌లోని అధికార వర్గాలు భావిస్తున్నవి.

దేశోద్ధారకుని దివ్య స్మృతి

(1 వ పేజీ తరువాయి)

కూడా మహిళాత్మక్రిష్ణ సభలలో ఆంధ్రజాతి ప్రభావాలను గోచరిస్తున్నారని, ఆర్యమహిళలను అనుగుణజీవితంలో నడవడం ఆ పుణ్యపురుషుని దివ్య స్మృతిని సంస్మరించుకోవటం పుత్రధర్మం నాడు ఆంధ్రులు చేయవలసిన పని అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాసాని వెంకటరత్నం ఒక సందేశంలో అన్నారు.

దేశోద్ధారకుని తలదలుంచుతూవారు ఆంధ్రజాతివైభవంగా జరుపుకుని ఆ మహనీయుని దివ్య స్మృతిని శిరసావహించాలని ఈ దినం నాటి నుంచి సర్వవిధాలా సూచరించాలని ఒక సందేశంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాజధానిలో సభ

దేశోద్ధారకులనాథుని నాగేశ్వరరావుపంతులు గారి 30వ వర్ధంతిఉత్సవసభ రేపు(ఏప్రిలు 10వ తేదీ)సాయంత్రం 6గంటలకు హైదరాబాద్‌లోని చిక్కడపల్లి యందలి 'ఆంధ్రపత్రిక' కార్యాలయంలో జరుగుతుంది. సర్వమెంటు సభ్యులు శ్రీ రెడ్డెప్పటి విశ్వనాథం అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ నల్లూరి పట్టాభిరామారావు, శ్రీ కొత్త అప్పన్న, శ్రీ బసలాల గోపాలకృష్ణయ్య, డా. దివాకర్ల వెంకటావధాని, శ్రీ చెట్టూరి సుందరరామమూర్తి ప్రసంగిస్తారు.

—:o:—

చిలీలో విమాన ప్రమాదం

36 మంది మృతి

శాంటియాగో, ఏప్రిల్ 9 : దక్షిణ చిలీలోని పర్వతప్రాంతాలలో డి. డి. 3 ప్రయాణీకుల విమానం గత రాత్రి కూలిపోయి నగ్గలబడిపోయింది, అందులో పున్న 36 మంది చనిపోయి వుండవచ్చునని చిలీ ఫెడరేషన్ పోలీసువారు నేడు పేర్కొన్నారు.

విమానంలో 33 మంది ప్రయాణికులు, ముగ్గురు సిబ్బంది వున్నట్లు నేడికో ఎయిర్ లైన్స్‌వారు పేర్కొన్నారు. ప్రయాణికులలో ఒక పల్లకీయర్లు బృందం కూడా వున్నట్లు తెలుస్తున్నది.

ఒక విమానం కూలిపోయి నంటలలో తగులబడటం తాను చూసినట్లు ఒక రైతు చెప్పినట్లు పోలీసులు పేర్కొన్నారు.

—:o:—

లాంచీ ప్రమాదంలో 200మంది పాకిస్తాన్ జాతీయుల గల్లంతు

కరాచి, ఏప్రిలు 9 : పరిమితి సంఖ్యకంటే ఎక్కువ మంది ప్రయాణం చేస్తున్న లాంచీ మునిగి పోగా సుమారు 200 మంది గల్లంతు అయినట్లు భావిస్తున్నారు. ఈ దుర్ఘటన ఇటీవలే సింధులో జరిగింది.

పాత లాంచీలలో పర్యటయాత్ర మొగించిన పిమ్మట పాకిస్తానీయులు తిరిగి వస్తున్నారు. లాంచీ ఒక ఇసుక దిబ్బకు కొట్టుకున్నదనీ యీ ప్రమాదం జరిగింది. ప్రయాణం చేస్తున్న వారికి ప్రమాదం ప్రాణాలు కూడా లేవని అధికారులు చెబుతున్నారు. అధికార దర్యాప్తు ప్రారంభమైనది.(యు.ఎస్.ఐ)

రాష్ట్ర అధికార ఉన్నతాధికారులు జార్జ్‌టౌన్ భవనంలోని అలంకరణ చేయించారు.

పూరేగింపు శాంతియుతంగా జరిగేటట్లు బాగుచేసినవి. పోలీసులు అప్రమత్తమై వుంచే బట్టు చేశారు.

వివిధ ప్రాంతాలలో గుంపులను అదుపులో పెట్టడం పోలీసులకు సంతోషకరమైనది.

పూరేగింపులో పాల్గొన్న రెండు వేల మంది కొత్తగా అల్లరి పెట్టడంతోనే పరిస్థితులలో మార్పు ఇచ్చారు. వ్యక్తులు క్రింద పడిపోయారు. అందులో ఎనిమిది గాయాలు అగినాయి. ఆయనను ఆస్పత్రిలో చేర్చారు.

గంజరాజ్ సూరన రాజధాని

సర్వాంగ సుందరంగా యాజాందించే దర్శనాలు

యామ్మనాబాద్, ఏప్రిల్ 9 : [illegible] కొత్త రాజధాని "గాంధీనగర్" [illegible] ఉద్ధ ఉద్యానవనాలలో అందాలు [illegible] యాలాడుతున్నవి. [illegible] ఎన్నికలలో [illegible] నాయకులు. [illegible] ప్రజలు [illegible] వారిలో [illegible] ఎన్నికలకు [illegible] ఆదరాలు [illegible] వారు భావించేవారు. ప్రదర్శనలు [illegible] కాంగ్రెస్ [illegible] ఉన్నంత [illegible] గెలిచేవారు.

అయితే కాంగ్రెసు ప్రజాస్వామ్యంలోని విశ్వాసం ఉన్నదన్న విషయాన్ని గత ఎన్నికల సుస్పష్టం చేశాయి. రాష్ట్రాలలోను, కేంద్రంలోను ఎన్నికలకు కాంగ్రెస్‌పార్టీయే నిర్వహించినప్పటికీ, అనేక రాష్ట్రాలలో పార్టీ వోడిపోవడం, కేంద్రంలో పార్టీబలం తగ్గడంవల్ల అన్నిపార్టీలూ సమానావకాశాలున్నాయనీ, యీ విధానానికి నిత్య పునాది ఉన్నదనీ ఋజువయింది.

ప్రశ్న : రాజకీయ సంఘర్షణవల్ల యీ సంవత్సరం రాష్ట్రంలోను, రాష్ట్రాలలో — కాంగ్రెస్, కాంగ్రెసేతర సంకీర్ణ ప్రభుత్వాలు కలిసి 14 ప్రభుత్వాలు పడిపోయాయి. దేశ రాజకీయాలు క్షీణించకుండా ఆపుచేయడానికి పరిష్కారమార్గం ఏదైనా చూడగలరా ?

శ్రీమతిగాంధి : మీరు దీనిని క్షీణదశ అనవద్దు. కాని రాజకీయ పరిపూర్ణత్వాన్ని సాధించడంలో యిది ఒకదశ. ఈ దశలో ప్రయత్నాలు చేయక తప్పదు. దీనికి నేను నిరాశ చెందడంలేదు. ఆశాభావానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. కాని చేయవలసిన కృషి చాలా ఉంది.

శ్రీ దేశాయ్ : ఉత్తరప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్ లలోని కాంగ్రెస్‌పార్టీల సభ్యులు పార్టీనుంచి విడిపోవడంవల్ల, అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాలు పడిపోయాయి. మిశ్రమవర్గాలు సరిగా వ్యవహరించనందున కాంగ్రెసేతర ప్రభుత్వాలు పడిపోయాయి. ఇతర ప్రభుత్వాల వ్యవహారాలలో జోక్యం చేసికొనడం కాంగ్రెస్ పార్టీ విధానంకాదు. రాష్ట్ర ప్రభుత్వాలన్నిటినీ కేంద్రం సమానంగానే చూసింది.

కాంగ్రెస్‌నుంచి, ప్రతిపక్షాలనుంచి సభ్యులు విడిపోవడం మంచిదికాదు. సమంజసంగా ఆలోచించేవారెవరైనా దీనిని కాదనరు. కాని దీనికి ప్రత్యామ్నాయ మార్గం ఏదీలేదు. ఇలాంటి అసుఖవాతావరణం వల్ల పార్టీలు సుస్థిరత గురించి, కొన్ని ప్రమాణాలను గురించి బాగా ఆలోచన చేసికొనే అవకాశం ఉంది. రాజకీయ పార్టీలు ఉపయోగించే తప్పుడు పద్ధతులకు ప్రజలు లొంగిపోకుండా కూడా ఉండేటట్లు ఉంది.

ప్రజాస్వామ్యం అభివృద్ధికి నేరుగా హానికరం ఏదీ లేదు. మనం కృషిచేయాలి కృషిలో వచ్చే తప్పులను సరిదిద్దుకోవాలి ఇప్పుడు జరుగుతున్న సంఘటనలన్నీ భవిష్యత్తులో మనకర్తవ్యాన్ని బోధిస్తాయనే నా నమ్మకం. అందువల్ల ప్రజాస్వామ్యం మరింత సుస్థిరత చెంది, అభివృద్ధి చెందుతుంది.

"నా దృష్టిలో ఇప్పుడే మార్పు కలుగుతోంది. వివిధరకాల చిక్కులు ఇబ్బందులు మనదేశంలోని జనసామాన్యానికి ఆందరికీ యీ విషయాలను గురించి వివరణ చేసికొనే శక్తి ఉంది. అందువల్ల నేను దేశభవిష్యత్తు ఎట్లనుకు, దేశంలో ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందడంవల్లను చాలా ఆశాజనకంగా ఉన్నాను.

రాజకీయపక్షాల విలీనం

ప్రశ్న : మిశ్రమ మంత్రి సర్వాలు ఏర్పాటు చేయాలని కోరుతున్న ఒకే విధమైన భావాలు గల రాజకీయ పార్టీలు విలీనం అయి ఒకే పార్టీగా రూపొందటం మంచిదని మీరు భావిస్తున్నారా?

శ్రీమతి గాంధి: ఒకే భావాలు గల పార్టీలు ఏ పార్టీ కూడా లేనందు అంతర్గతంగా ఒకే భావం ఉన్నట్లు తోచటం లేదు.

శ్రీ దేశాయ్ : ఇటీవలి విలీనాలు గల ఒకే భావాలు గల పార్టీలు ఏవి ? మొదటి యీ ప్రశ్న గురించి ఆలోచించాలి. పార్టీలు ఒకే విధంగా తీసుకున్నట్లయితే, మనదేశపు ఇటువంటి ఒకే పార్టీగా ఏర్పడి అయితే ప్రజలకు లిక్కుకు లేకుండా పోతుంది. అని ఒకే విధానం, పద్ధతులు అనుసరిస్తే, ఎక్కడో సందేహం.

అనేక పార్టీలు మారుగా మూడోవాలుగో పార్టీలు ఏర్పడటం అవసరం, సంకీర్ణ మారుగా సమాంతరంగానే జరుగుతూ గాని, క్రమబద్ధంగా జరుగుతాయి. ఒకే భావాలు గల పార్టీలు ప్రభుత్వ స్థాపన కోసరం జట్టులకు చేరటం, అదే సమయంలో బయట ఎన్నికలలో పరస్పరం పోటీ చేయటం యీ కారణంగా ప్రభుత్వంలో పరస్పరం అవగాహనలో మెలగటం కంటే విభిన్న పార్టీలు ఏవో మూడో వాలుగా పార్టీలుగా విలీనం కావటమే మంచిది. ఏదేశంలో చాలా కాలం పాటు మిశ్రమ మంత్రి వర్గాలు పటిష్టంగా పని చేసిన సాదృశ్యాలు ఉన్నాయి.

అయితే విఫలమైన సంఘటనలు కూడా ఉన్నాయి. చివరకు ఏదో ఒక పార్టీ బలపడి ఆ పార్టీ అధికారం చెల్లబడి కామన్ ప్రజాస్వామ్యం బలపడటానికి దోహదకారమార్గం

పార్లమెంటరీ పద్ధతి - అధ్యక్ష పాలన

ప్రశ్న:—ప్రస్తుతంవున్న పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వంనుండి అధ్యక్ష పాలన ప్రభుత్వం ఏర్పడితే సుస్థిరత్వం వుంటుందని కొన్నివర్గాల అభిప్రాయాన్ని మీరు బలపరుస్తారా?

శ్రీమతిగాంధి:—ఒకే జాతీయ పరిపక్వతానికి చెందినవే మన సమస్యలు పార్లమెంటరీ పద్ధతి విఫలమైనదని యింకా స్పష్టం కాలేదు. అధ్యక్ష పాలనవలన ప్రజలు పరిపక్వ దశకు చేరుకోంచారని భావించలేము,

ప్రతిపద్ధతిలోనూ విపరీతాలు తప్పవు అమెరికాలోకూడా శాసన విభాగానికి, పరిపాలనా విభాగానికి మధ్యగల విభేదాలను ఎలాపరిష్కరించాలో తేలలేదు. అమెరికాలో కూడా ఒక దశలో అధ్యక్ష పాలనమండి పార్లమెంటరీ పద్ధతిలోకి మార్పు జరగాలని ప్రయత్నం జరిగింది. అన్ని పార్టీలలోనూ నిస్వార్థ వ్యక్తులు వుంటేనే సుస్థిరత ఏర్పడు తుంది

శ్రీ దేశాయ్:—మనదేశంలో గల పార్లమెంటరీ పద్ధతికంటే అధ్యక్ష పాలన పద్ధతి మెరుగు అని నేను భావించటంలేదు. ప్రజాస్వామ్యంలో నమ్మకం లేని వ్యక్తులు యిటువంటి అడ్డదారులు సూచిస్తుంటారు. ప్రపంచంలో ఏ దేశంలో కంటే యీదేశంలో ప్రజాస్వామ్యం సుస్థిరంగా వుంటుంది

మిశ్రమ మంత్రివర్గాలు

ప్రశ్న:—మిశ్రమ మంత్రివర్గాలలో పనిచేసే వివిధ పార్టీల మధ్యగల విభేదాలు పరిపాలనను సాధిస్తూ జరుగుతున్నాయని భావిస్తున్నారా? రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ కూడా వివిధ పక్షాలుగల మిశ్రమ ప్రభుత్వాలు అవసరమని మీరు భావిస్తున్నారా?

శ్రీమతి గాంధి:—ఎక్కడినో ఒకదాని అధికారంలోకి రాకుండాచేయటమే ఆదరంగా పెట్టుకున్న అవకాశవాద మిశ్రమ మంత్రివర్గాలు ఎలా పడిపోయాయో మనకు తెలుసు ఏదో ఒక లక్ష్య సాధనకు మిశ్రమ మంత్రివర్గం ఏర్పడాలి. మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుచేయటం మంచిది అని చెప్పటానికి వీలులేదు చెడు అని చెప్పటానికి వీలులేదు కేంద్రంలో వివిధ పక్షాల ప్రభుత్వం ఏర్పడే అవసరం నాకు కనిపించటం లేదు

శ్రీ దేశాయ్:—వివిధ పార్టీలతో కూడిన జాతీయ ప్రభుత్వం ఏర్పడలని కాంగ్రెస్ వ్యతిరేక రాజకీయ వర్గాలు మాత్రమే కోరుతున్నాయి. అటువంటి ప్రభుత్వం దేశానికి గాని, ప్రజాస్వామ్యానికిగాని క్షేమంకాదు కాంగ్రెస్ భావిస్తున్నది దేశానికి తీవ్రయుద్ధ ప్రమాదం ఏర్పడిన పరిస్థితులలో యీ మిశ్రమ ప్రభుత్వం ఎచేయగలదు అప్పుడు కేవలం యుద్ధంలో పోరాడే సమస్య కాబట్టి అఖిలపక్ష మంత్రివర్గం పని చేయగలదు. మిగిలిన సమయంలో వివిధ ఆర్థిక, సామాజిక కార్యక్రమాలు అమలు చేయవలసి వచ్చినప్పుడు యీ అఖిలపక్ష ప్రభుత్వం సరిగా పని చేయజాలదు.

అసాధారణ పరిస్థితుల్లోనే మిశ్రమ ప్రభుత్వం

(1 వ పేజీ తరువాయి)

[illegible] ఉన్నవి, అందువల్ల సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడటం [illegible] ఎన్నికలలో [illegible] ప్రజలు [illegible] ఎన్నికలలోనే [illegible] ఎన్నికలకు [illegible] ఎన్నికలకు [illegible] ఎన్నికలకు

దేశ సమస్యలపట్ల కాంగ్రెస్ అలక్ష్యం

పార్లమెంటరీపార్టీలో పలువురి నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:

అపరిష్కృతంగా ఉన్న సమస్యలను మరుకుగా పరిష్కరించకుండా, దేశంలో పరిస్థితిని దానిమూలాన దాన్ని వదిలేసినందుకు, పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యనిర్వాహక వర్గం సభ్యులు నేడు కేంద్ర నాయకత్వాన్ని విమర్శించారు.

మత కల్లోలాలు తరచుగా ప్రజ్వరిల్లడం, శివసేన, అకాలీసేన, గోపాల్‌సేన వంటి వివిధ సేనల రూపంలో నిచ్చిన్నకర దోరణులు బయల్పడడం, పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెస్‌లో చొరవ లేకపోవడం సభ్యుల విమర్శకు గురి అయినవాయి. చర్చల 90 నిముషాలపాటు జరిగాయి.

కాంగ్రెస్‌ను సందిగ్ధ స్థితిలో పడవేసింది సంస్థ నిర్వహణ విభాగమేనని శ్రీయుతులు మోహన్‌ధారియా, వోమమహంతా ప్రభృతులు అన్నారు. పెక్కు అపరిష్కృత సమస్యల విషయంలో ఎ. ఐ. సి. సి. నాయకత్వం వహించడం లేదన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప లేకత్తించిన ఆశలు ఎమ్మెల్యేలవని, యువతరానికి కొత్త బాధ్యతలేమీ అప్పగించబడలేదని వారు పేర్కొన్నారు.

అయితే ఈ విమర్శ ఏకపక్షమైనదని శ్రీమతి తారకేశ్వరినిన్హా వారికొందరు పేర్కొన్నారు. ప్రభుత్వంలో పని చేస్తున్న సీనియర్ నాయకులే సంస్థలోను పని చేస్తున్నారని వారు చెప్పారు.

మొత్తం మీద నాయకత్వం కాలాను గుణంగా కదిపించడం లేదన్న విమర్శతో శ్రీమతి నిన్హా ఏకీభవించారు. డాక్టర్‌కింగ్ హత్య జరిగినప్పుడు అధ్యక్షుడు జాన్సన్ ప్రవర్తించిన విధానాన్ని ఆమె ప్రస్తావించారు. హత్య జరిగిన వెంటనే ఆయన పెక్కు వర్గ వివక్ష వ్యతిరేక చర్యలు గైకొన్నారని, పరిమాన సమస్యల విషయంలో భారతీయ నాయకత్వం ప్రవర్తిస్తున్న తీరుకు యిది పూర్తిగా విభిన్నమైందని ఆమె చెప్పారు.

అస్సాం పరిస్థితిని గురించి ఆందోళన ప్రకటిస్తూ పునర్వ్యవస్థీకరణ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆమె కోరారు.

శ్రీ బిభూతిమిశ్రా మాట్లాడుతూ, కొన్ని రాష్ట్రాలలో మైనారిటీ ప్రభుత్వాలను బలపరిచే కాంగ్రెస్ విధానాన్ని దుయ్యబట్టారు. 'ఇజం' లను గురించి జరిగే ప్రసంగాలను ఆయన నిరసించారు. మంత్రుల విలాస మేత ప్రమాణాలను విమర్శిస్తూ, దీనివల్ల వారికి మరియు ఉద్యోగులకు మధ్య వ్యత్యాసం పెరుగుతున్నదని ఆయన చెప్పారు. కాంగ్రెస్‌ను కేడర్ ప్రాతిపదికగల పార్టీగా పరిణమింపచేయడంలో వెళ్లదలచిన వారికోసం ఖచ్చితమైన ప్రమాణాలను ఏర్పాటు చేయకపోతే, పార్టీకి భవిష్యత్తు లేదని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీమతి శారదా ముఖర్జీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి కాంగ్రెస్ పార్టీ పట్ల, కొన్ని పక్షాల ప్రాతికూల్యాలన్నీ సంక్లిష్టమైనదని పేర్కొన్నారు. ప్రస్తుత సాంఘిక ఆశాంతికి మూల కారణాలేమిటో కాంగ్రెస్ కనుగొనాలన్నారు. యువతరంలో అశాంతి వ్యాపించడం అనివార్యంగా సేనలు బయలుదేరడం ఈ అశాంతికి కారణమని ఆమె వివరించారు.

కాంగ్రెస్‌పార్టీయే గాక పక్షాలు కూడా ఎదుర్కొంటున్న పెక్కు క్లిష్ట సమస్యలను సమర్థంగా పరిష్కరించడానికి సభ్యులు సమష్టిగా సభ చేసిన నిర్ణయాలను అమలు పరచవలసిందని శ్రీమతి నిన్హా, శ్రీ మోహన్ ధారియా కోరారు. (యు.ఎన్.ఐ)

ఇతర పక్షాలతో పొత్తు

కాంగ్రేసేతర ప్రభుత్వాలు విఫలమైన రాష్ట్రాలలో కాంగ్రెస్‌పార్టీ తనలాంటి ఆలోచనా సరళికల పార్టీలతో పొత్తు కుదుర్చుకోవాలని కొందరు సభ్యులు వాదించారు.

—:o:—

ఉపరాష్ట్రపతి వి. వి. గిరి

రాజమండ్రి రాక ?

పేపరు బిల్లు సందర్శన

రాజమండ్రి, ఏప్రిల్ 8: ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మద్రాసు—హౌరా ఎక్స్‌ప్రెస్‌లో ఈనాడు ఉదయం యిక్కడకు వచ్చారు. పలువురు అధికార అనధికారులు ఆయనకు స్వాగతమిచ్చారు. శ్రీ గిరి నేటి మధ్యాహ్నం ఆంధ్రదాగితంబిల్లును, ఓ. ఎల్. టి. పి. కార్యాలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత దామెర్లదాసూరావు వర్ధంతి ఉత్సవాలకు అధ్యక్షత వహించారు. రోటరీక్లబ్ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

—:o:—

భారత్‌కు చైనా అధిక్షేపణ

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 8: న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయానికి చెందిన యిద్దరు భారతీయ ఉద్యోగులను అరెస్టు చేసినందుకు, చైనా భారత్‌కు నిరసన తెలిపింది.

పెకింగ్‌లోని భారతీయ దివ్యత్వ వ్యవహార్తి శ్రీ ఆర్. డి. పాండేను విదేశాంగశాఖ ఆదేశాలు పిలిపించి 'చైనా రాయబార కార్యాలయం మామూలుగా పని చేయడానికి అవసరమైన పరిస్థితులను కలిగించాలనే ప్రభుత్వం ఆ యిద్దరు భారతీయ ఉద్యోగులను అరెస్టు చేయడం [illegible] న్యాయమైనవి అల్పమైనవి పేర్కొన్నది.



విజయవాడలో పిల్లంపాలెం ప్రారంభోత్సవం చేసిన అధ్యక్షులు శ్రీ వి. వి. గిరి లోటరికిట్ అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. ఎస్. మణితో ముచ్చటిస్తున్న దృశ్యం. చిత్రంలో క్లబ్ మాజీ అధ్యక్షుడు డి. యస్. దత్తు ప్రభృతులనుకూడా చూడవచ్చు

అమెరికాలో ప్రశాంత పరిస్థితి

న్యూయార్క్, ఏప్రిల్ 8:

విస్తృతంగా విధించబడిన కర్ఫ్యూలు, పోలీసులు, జాతీయ భద్రతాదళాలు, సైన్యం బలప్రయోగం జరపడం జరిగిన కారణంగా అమెరికాలోని కల్లోలిత భాగాలలో చాలావరకు నేటి ఉదయానికి ప్రశాంతపడినట్లు కనిపిస్తున్నది.

అయితే క్షిప్త దశ దాటిపోయిందని చెప్పడానికి అధికారులు సిద్ధంగాలేరు. నీగ్రో నాయకుడు డాక్టర్ కింగ్ హత్యానంతరం కోపోద్రిక్తులైన నీగ్రోలు దాదులో అట్టుడికినట్టుడికి పోయిన న్యూయార్క్, వాషింగ్టన్, చికాగో, డెట్రాయిట్, బాల్టిమోర్, అట్లాంటాలలో నిన్న రాత్రి చెదురుమదురుగా కొట్లాటలు జరిగినా ప్రశాంతంగా గడిచిపోయింది.

అయితే నష్టిరిల్, టేరిపిస్, న్యూఆర్లన్స్, పిట్స్‌బర్గ్, బాల్టిమోర్, జార్జియాలలో దుర్వార్తలు కొనసాగుతున్నాయి.

కేరళ ఎస్. ఎస్. పి. మంత్రుల రాజీనామా సమస్య

రాష్ట్ర ఎం.ఎల్.ఏ.ల వ్యతిరేకత

త్రివేంద్రం, ఏప్రిల్ 8: కరవు సమస్యపై కేరళ రాష్ట్ర సంఘటన ప్రభుత్వం నుంచి ఎస్. ఎస్. పి. మంత్రులు రాజీనామా చేయాలన్న పార్టీ వాదించు కార్య నిర్వాహక వర్గం కోరికను రాష్ట్ర ఎస్. ఎస్. పి. శాసన సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. ఎస్. ఎస్. పి. శాసన సభ్యుల నాయకుడు, పార్టీ అధ్యక్షుడు శ్రీ పాలాపాడ్ రాయల్ నడిపిస్తున్నారు.

ఆయన ఒక ప్రకటన చేస్తూ, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించక పోతే మరుక్షణం ప్రభుత్వం నుంచి వైదొలగడానికి ఎస్. ఎస్. పి. సభ్యులు సిద్ధం కాగలరని, దాని కరవు సమస్య కేరళ ప్రజలకు సమస్య కాదని తెలియ చేశారు.

కరవు తీర్చడానికి, బాధితులైన ప్రజల పట్ల అంతటి ఆసక్తి గల ఎస్. ఎస్. పి. ఉత్తరాది నాయకత్వం దక్షిణాది ప్రజల సమస్యలను, కేరళలో రాజకీయ పరిస్థితిని అర్థం చేసుకోకపోతే పార్టీ మనుగడలేదని ఆయన జాతీయ నాయకత్వాన్ని హెచ్చరించారు.

—:o:—

ఇరాక్‌లో రైల్వేల అభివృద్ధికి భారత్ తోడ్పాటు

న్యూఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఇరాక్ రైల్వేల అభివృద్ధికి భారత రైల్వేల సహకారం పొందేందుకు ప్రస్తుత ఇరాక్ పర్యటిస్తున్న ఇరాక్ ప్రతినిధివర్గం నేడు రైల్వేమంత్రి ఆధ్యక్షుడు శ్రీ బి. డి. ఖండేల్‌వాల్‌ను కలుసుకున్నది.

ఇరాక్ అభివృద్ధి పథకాలలో భారత రైల్వేల పనిగా తోడ్పడగలవన్న విషయాన్నిగురించి చర్చలు జరిగినవి. ఇరాక్ ఈ దేశంనుంచి కొన్ని రైల్వే ఇంజన్లు, కోచులు కొనుగోలు చేయవచ్చు. ఇరాక్ ప్రతినిధివర్గానికి ఇరాక్ రైల్వేల డైరెక్టర్ జనరల్ సేజర్ జనరల్‌తో కూడా నిపుణులతో సమావేశం కావడానికి ఉత్తర వియత్నాం సంసిద్ధంగా వున్నదని హనోయ్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

ఈ చర్చలు రాయబారుల స్థాయిలో జరగాలని రేడియో పేర్కొన్నది.

జాన్సన్‌కు హనోయ్ లేఖ

శాంతి చర్చలకు స్థల నిర్ణయంపై

వాషింగ్టన్, ఏప్రిల్ 8: అమెరికా, ఉత్తర వియత్నాం ప్రతినిధులు కలుసుకోవడానికి తగిన స్థలాన్ని, కాలాన్ని నిర్ణయించడానికి యిక చర్చలు కైరోసమీపమైన హనోయ్ నుంచి తమకు సందేశం వచ్చిందని, అధ్యక్షుడు జాన్సన్ నేడిక్కడ ప్రకటించారు.

నాంఫెన్‌లో చర్చలు

ఉత్తర వియత్నాం సంసిద్ధత

టోక్యో, ఏప్రిల్ 8: కంబోడియా రాజధాని నగరం నాంఫెన్‌లోగాని, పరిసర ప్రాంతాలలోగాని, పరస్పర ఆమోదయోగ్యమైన మరెయితర నగరంలోగాని ప్రాథమిక సంభాషణలు జరపేందుకు అమెరికన్ ప్రతినిధులతో సమావేశం కావడానికి ఉత్తర వియత్నాం సంసిద్ధంగా వున్నదని హనోయ్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

సంఘంలో సైన్స్‌కు అర్హమైన స్థానం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:

దేశంలోని శాస్త్రవేత్తలు, సాంకేతికజ్ఞులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం 'పూర్తిగా గుర్తించిందం'దని, విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలకు సమాజంలో 'సరియైన స్థానం' యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ అన్నారు.

భారతీయ శాస్త్రవేత్తల సంఘం 20వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటైన "సైన్స్ వారోత్సవాల"కు ప్రారంభోత్సవం చేస్తూ, శాస్త్రవేత్తలు తమకు యిచ్చుకు ఏదురవుతున్న అవరోధాలను చూసి నిరాశోపహతులు కారాదని ఆమె చెప్పారు.

సమాజంలో తమ కెలాంటి స్థానంలేదని శాస్త్రవేత్తలు భావించరాదని, ఈ అవరోధాలను "ఒక సవాలుగా" వారు ఎదుర్కొనాలనీ ఆమె ఉద్బోధించారు. జరిగిన సంవత్సరంలో దేశంలో సంభవించిన ప్రధానమైన మార్పులన్నీ యీ "అవరోధాలు" భాగమనీ "ఇంకా మార్పులు" జరగనున్నవని ఆమెచెప్పారు.

శాస్త్రవేత్తలలో "నిరాశాభావం" పై సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్. పి. సుబ్బా చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ, సమాజ వ్యవస్థాస్వరూపంలో సంభవించే మార్పుల్లో విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలు పరికరాలు కాగలగడానికీలుగా వాటికి ముఖ్యమైన పాత్ర యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

ప్రగతికి, అభివృద్ధికి అవసరమైన ఈ మార్పులు కొనసాగడానికి కలిసికట్టుగా పనిచేయవలసిందని శాస్త్రవేత్తలకు, శాస్త్రవేత్తల సంఘాలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు ప్రజలకు యింతోధిక ప్రయోజనకరం కావడానికి ఈ రెండు కార్యకలాపాలను పరిణత సమన్వయ పరచడం, పద్ధతులకు సంబంధించిన ప్రతిష్ఠంభనలను తొలగించడం అవసరమని ఆమె అంగీకరించారు. (యు. ఎన్. ఐ.)

అకాశవాణి వాణిజ్య ప్రసారాల విస్తరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఆకాశవాణివాణిజ్య ప్రకటనల ప్రసారప్రకటన ఇదివరకాలంలో కలకత్తా, ఢిల్లీ, మద్రాసులకు విస్తరించి పోనే అమలాపరచ్చారు.

త్వరలోనే ఈ ప్రకటనల ప్రసారం 1967 నవంబర్‌లో ప్రారంభమైంది. దీని వల్ల సుమారు 45 లక్షల రూపాయల ఆదాయం ఉదయించగలదని భావించబడుతున్నది. పూనా, నాగపూర్ కేంద్రాలలో కూడా ఈ పథకం ప్రారంభించ బడింది. ఈ సమయం పొడగింపు కలుగ, పర్యటకులలో బహుళ ప్రచారం సాధించింది.

బొంబాయి నుంచి నెలకు 112 మంది ప్రకటనకర్తల ప్రకటనల ప్రసార మవుతాయి. వీరిలో అధికులు ప్రైవేటు రంగం వారు. (యు. ఎన్. ఐ).

చమురు ఉత్పత్తుల ధరల నిర్ణయం

ప్రభుత్వం పునఃపరిశీలిస్తున్నదని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: చమురుఉత్పత్తుల ధరలను నిర్ణయించడంలో ప్రస్తుత పద్ధతిలోని అవకతవకలపుస్థానాలు, వాటి ధరల స్థిరీకరణగురించి ప్రభుత్వం పునఃపరిశీలన జరుపుతున్నదని నేడు లోక్‌సభలో పెట్రోలియం, రసాయనాల ఇనాయమంత్రి శ్రీ కొత్తపల్లి రామయ్య శ్రీ దీదేశ్వర కలితాకు జవాబుగా తెలియజేశారు.

గౌహతి చమురు శుద్ధి కర్మాగారంలో ఉప ఉత్పత్తిగా తయారయే ఫర్నేస్ ఆయిల్, బొంబాయి, కలకత్తాలలో దూరప్రాంతాలలో ఉత్పత్తి స్థానంలో కంటె తక్కువ ధరకు విక్రయించబడుతోందని శ్రీ కలితా పేర్కొన్నారు. దిగుమతులతో సమానత పుండాలన్న దృష్టితో ధరలను నిర్ణయించే విధానం వలన యీ తేడాలు ఏర్పడుతాయని శ్రీ కొత్తపల్లి రామయ్య తెలియజేశారు.

రూ.250/- [illegible]

JAPAN RADIO CO. (APM)
P. O. Gandhinagar, Delhi-31.

మిర్గాదత్త శర్మ

వైద్య వారసులని సంప్రదించండి.

బెంగుళూరు : 14&15, ఏప్రిల్ (ఉ.7.30 నుండి మ. 1 వరకు సా.4 నుండి7 వరకు) మద్రాస్ ఓల్డ్‌లాడ్జ్ హోటల్, 5, సంపంగి టాంక్‌రోడ్, ఫోన్ : 74111.

బళ్లారి : 26 ఏప్రిల్ (ఉ. 7.30 సా. 5) మీనాక్షిలాడ్జి, జంగుళూరోడ్, ఫోన్: 362

శ్రీశైలం:27 ఏప్రిల్ (ఉ. 7.30 సా. 5) సంతోష్‌బోర్డింగ్&లాడ్జింగ్, ఫోన్ : 247.

గుల్‌బర్గా : 28ఏప్రిల్ (ఉ.7.30 సా.5) మోహన్‌లాడ్జి, మిల్‌రోడ్, ఫోన్ : 294.

విషయం కూడా ఆలస్యం కాకుండుటకు వీరు విమానంలోనే ప్రయాణం చేస్తారు. పై తేదీలు గుర్తించి వారి ప్రస్తుమైన వైద్య సలహాలు పొందండి.

* గుండె జబ్బులు * నరముల దౌర్బల్యము * విషరక్తములు * జీర్ణాశయవ్యాధులు * మతిభ్రమ * మూర్ఛ * లతిమూత్రము * శ్వేత మచ్చు * భగందరము * ఉబ్బసము * మూలశంఖ * తుంటినొప్పులుమరియు రోగులు సంప్రదించండి.

KALPA PHARMACY,
Navratna Chowk, Julundur city
KP.NP.12F

కేరళ కేసరి శ్రీ ఫానుపిళ్లై

వీడ్కోలు సభలో ముఖ్యమంత్రి జోహార్లు

హైదరాబాద్, ఏప్రిల్ 8: ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా రిటైర్ అవుతున్న శ్రీ పట్టం థానుపిళ్లై గౌరవార్థం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాజభవన్ ఆవరణలో వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు.

తన ఈ నాలుగేండ్ల సుదీర్ఘకాలంలో తన పట్ల ఎంతో గౌరవాన్ని, అభిమానాన్ని చూపించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రజలకు శ్రీ థానుపిళ్లై తన కృతజ్ఞతలు తెలియజేశారు.

అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రకేసరి స్వర్గీయ ప్రకాశంగారు ఆంధ్రులకు ఎలాంటి పూజనీయుడో కేరళ ప్రజలకు శ్రీ థానుపిళ్లై అలాంటివారని అన్నారు. శ్రీ థానుపిళ్లై రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లప్పుడూ విజ్ఞతతో కూడిన సలహాలను యిచ్చేవారన్నారు.

శ్రీమతి థానుపిళ్లై సంఘసేవను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి రెడ్‌క్రాస్ కోసం ఆమె ఏడు లక్షల రూపాయలను ప్రోగుచేసిందని, త్వరలోనే రెడ్‌క్రాస్ భవన నిర్మాణం జరగగలదని చెప్పారు.

83 సంవత్సరాల వయస్సు గల శ్రీ థానుపిళ్లై కొంత కాలంగా అస్వస్థులుగా వున్నారు. ఇద్దరు అంగరక్షకుల సహాయంతో ఆయన సభా వేదిక పైకి వచ్చి, సభకు విచ్చేసిన మంత్రులను, న్యాయమూర్తులను, శాసన సభ్యులను సైనిక ఉద్యోగులను, యితర అధికార అనధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. "యిలాంటి సందర్భాలలో మామూలుగా అయితే నేను రెండుమూడు గంటలు మాట్లాడివుండేవాడిని ప్రసంగించడం అంటే నాకు యిష్టమే కాని. ఇక్కడ నెలకొనివున్నఆదరణ పూర్వకమైన వాతావరణంలో కలిగే ఉత్సాహం అటువంటిది. ఆంధ్రప్రదేశ్ ప్రజలలో యితరత్రా ఎలాంటి లోపాలు వున్నప్పటికీ, యితరుల పట్ల మాత్రం ఎంతో అభిమానాన్ని చూపించగలరు' అని శ్రీ థానుపిళ్లై అన్నారు.

శ్రీ పిళ్లై ముఖ్యమంత్రికి జోహార్లు అర్పిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి బయటకు కన్పించేదాని కన్నా లోతయిన మనిషని, శాంతస్వభావుడు, సంతోషి అని అన్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి మరునాటికి ఆనందార్థాలు వున్నాయి సర్వాధ్యాలమధ్య గవర్నర్ పేర్కొన్నారు.

ప్రభుత్వాన్ని నడపడం చాలా క్లిష్టమైన పని అని అయితే శ్రీ బ్రహ్మానందరెడ్డికి మాత్రం ఆ పని అంత బరువయినది కాదని శ్రీ పిళ్లై అన్నారు. ముఖ్యమంత్రి ఎలాంటి సమస్యనయినా ఎదుర్కొని, విజయ వంతంగా అయిపోవడగలరన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని కేంద్రానికి బదలాయించబడకుండా వున్నపక్షంలో ఆయన ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని మరింతగా నడిపించడాన్ని [illegible] కోరుతున్నానని గవర్నర్ అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఆయన సహచరులు ఆశీరికి ప్రతిక్షణం కూడా బలం చేకూర్చుగలరని ఆశిస్తున్నానన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు, చార్మినార్, పిశాచ రేవు, తిప్పక్కి, రామప్ప దేవాలయాలు, వరంగల్ ముఖద్వారం చిత్రాలు గల నిర్మల్ కళాఖండాన్ని శ్రీ థానుపిళ్లైకు, బిద్రీ పాత్రను శ్రీమతి పాన్నమ్మథానుపిళ్లైకు బహూకరించారు.

నేతాజి యువజన గ్రంథాలయ వార్షికోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 8: ఇక్కడ సీతారాంపురంలోని శ్రీ నేతాజి యువజన గ్రంథాలయానికి నూతన సంవత్సరానికి శ్రీయుతులు కపటం సుబ్బారావు (అధ్యక్షులు) ఇజ్జాడ అప్పల నాయుడు (ఉపాధ్యక్షులు), పడాల సన్యాసిరావు (కార్యదర్శి) అంకిరెడ్డి వెంక టేశ్వరరావు (సహాయ కార్యదర్శి), పీచుపర్తి సింహాచలం (కోశాధికారి), బొప్పాలపాటి, జి. సాంబశివరావు, బి. సూర్యనారాయణ, ఇజ్జాడ రంగారావు (సభ్యులు)గా ఎన్నికైనారు.

అనారోగ్యం తగ్గినా హోటల్ యజమానులు రేట్లు తగ్గించ నందుకు నిరసిస్తూ తీర్మానం చేశారు. జగిరంగ సభకు శ్రీ అచురావు అధ్యక్షత వహించారు. ఉదయం శ్రీ కొల్లి నాగేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. శ్రీ పి. జగ్గారావు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగి ఎన్నికలు జరిగాయి.

శ్రీ పిల్లంపాలెం ప్రారంభోత్సవం చేసిన అధ్యక్షులు శ్రీ వి. వి. గిరి లోటరికిట్ అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. ఎస్. మణితో ముచ్చటిస్తున్న దృశ్యం. చిత్రంలో క్లబ్ మాజీ అధ్యక్షుడు డి. యస్. దత్తు ప్రభృతులనుకూడా చూడవచ్చు

ఆశియా అభివృద్ధి బ్యాంకు నుండి భారత్ నిధులు ఆశించదు

— మొరార్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఆసియాఅభివృద్ధి బ్యాంకునుండి భారతదేశం నిధులు తీసుకునే అవసరం వుండదని ఉపప్రధాని శ్రీ దేశాయ్ నేడు పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

ఆసియా అభివృద్ధి బ్యాంకునుండి భారత దేశం భారీగా నిధులు తీసుకొంటుందని బ్యాంకు సభ్యులు భావించినప్పుడు యిటీవల తాము మనిలాకెళ్ళినట్లు శ్రీ దేశాయ్ చెప్పారని పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇటీవల మనిలాలో జరిగిన ఆసియా అభివృద్ధి బ్యాంకు సమావేశంలో భారత దేశంతరఫున శ్రీ దేశాయ్ పాల్గొన్నారు. భారత దేశంనుండి [illegible] బ్యాంకు నుండి నిధులు తీసుకునే అవసరం వుండదని అయన పేర్కొన్నారట.

పిలిప్పీన్స్, తాయ్‌లాండ్‌లో తాము జరిపిన పర్యటనపై వచ్చిన ప్రశ్నలకు శ్రీ దేశాయ్ సమాధానం చెప్పారు. బ్యాంకు మొదటి సమావేశంలో పాల్గొనటం సముచితమని భావించి తాము మనిలావెళ్ళినట్లు శ్రీ దేశాయ్ అన్నారు. బ్యాంకు పనితీరులోగా పని చేయాలని భారత దేశం గట్టిగా కోరుతున్నదని శ్రీ దేశాయ్ అన్నారు. సమావేశానికి భారతనుండి ఒక సీనియర్‌మంత్రి రావటం సభ్యదేశాలు హర్షించాయని కూడా శ్రీ దేశాయ్ చెప్పారట.

తరువు ప్రయాణంలో శ్రీ దేశాయ్ బ్యాంకాక్‌లో ఒక రోజు ఆగి తాయ్‌లాండ్ ప్రధాని, విదేశాంగ మంత్రులతో చర్చలు జరిపారు.

కమ్యూనిస్టులతో పొత్తుకు క్రాంతిదళ్ వ్యతిరేకత

జాతీయ కార్య నిర్వాహకవర్గం తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 :—"భారతీయ పైన లక్ష్యానికి అంకితం కాని, భారత్ సార్వభౌమాధికారం పట్ల భక్తిలేని పార్టీలతో 'పొత్తులు' నివారించ వలసిందని భారతీయ క్రాంతిదళ్ జాతీయ కార్య నిర్వాహక వర్గం నేడు తన రాష్ట్ర శాఖలను ఆదేశించింది.

రాజకీయ పరిస్థితిని అంచనా వేస్తూ కార్య నిర్వాహక వర్గం నేటి ఉదయం చేసిన తీర్మానంలో ఈ ఆదేశం పొందు పరచబడింది.

"మతాలకు— వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక, జాతీయ వ్యతిరేక శక్తులు యిటీవల ప్రమాదకరంగా పెంపొందడం" ఆందోళన, క్షోభకు కలిగిస్తున్నదని కార్య నిర్వాహక వర్గం పేర్కొన్నది.

"స్వీకరించిన పట్టిన కాంగ్రెస్ పార్టీనాయకత్వంలో గాని, అతివాద కమ్యూనిస్టు పార్టీతో గాని" ఎలాంటి పొత్తు చేయరాదన్న దోరణి ఈ తీర్మానంపై చర్చలో బయల్పడింది. జాతీయ కార్య నిర్వాహక వర్గానికి నమ్మకమైన వారాలకు చెప్పారు.

యు. పి.లో రాజకీయ పరిస్థితిప్రస్తావిస్తూ, మెజారిటీ ఎవరికో తేల్చడానికి రాజ్యాంగ బద్ధమైన సంప్రదాయాల ప్రకారం శాసనసభ ఒక్కటే తగినదని కార్య నిర్వాహక వర్గం అభిప్రాయపడ్డది.

సంయుక్త విధాయక్‌దల్ అధికారంలో నుంచి తప్పుకోవడానికి సభలో దానికి మెజారిటీ పోవడం కారణం కాదని, నాయకులు శ్రీ చరణ్‌సింగ్ రాజీనామా చేయడమే కారణమని కార్య నిర్వాహక వర్గం పేర్కొన్నది.

యు. పి.లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసే పనిని శ్రీ హరిష్‌చంద్రకు అప్పగించవలసిందని కార్య నిర్వాహక వర్గం రాష్ట్ర నాయకులకు సూచించింది.

ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ జాతీయ కార్య నిర్వాహక వర్గానికి ఒక నివేదిక సమర్పించిన దరిమిలా యు. పి.పై తీర్మానం ఆమోదించబడింది. దీనిపై చర్చకు శ్రీయుతులు ఉదిత్ నారాయణ్‌తర్కు, శ్యామ్ లాల్‌దాస్, రామ్‌నారాయణ త్రిపాఠీ, పృథ్వీ రాజసేట్ పాల్గొన్నారు.

హర్యానాలో మధ్యంతర ఎన్నికల్లో 15 స్థానాలకు క్రాంతిదళ్ పోటీ చేయాలని కార్య నిర్వాహక వర్గం నిర్ణయించింది. అభ్యర్థుల పేర్లు త్వరలో ప్రకటించబడతాయి.

శ్రీ తిఖత్‌మల్ జైన్ మధ్యప్రదేశ్‌లో రాజకీయ పరిస్థితి వివరించారు. శ్రీ చరణ్‌సింగ్, పార్టీ అధ్యక్షుడు శ్రీ మహామాయి ప్రసాద్ సింగ్లా తాము యిటీవల గ్వాలియర్ రాజమాతతో జరిపిన చర్చలను వివరించారు.

రాజమాతతోను, ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్‌సింగ్‌తోను, యితరులతోను జరుగుతున్న సంభాషణలు కొనసాగించాలని జాతీయ కార్య నిర్వాహక వర్గం అభిప్రాయపడింది.

ప్రవర్తనా నిబంధనావళిపై పునరాలోచన

దేశంలో ఆరోగ్యకరమైన, భాధ్యతాయుతమైన ప్రజాజీవితాన్ని పెంపొందించడానికి ప్రాథమికమైన ఒక ప్రవర్తనా నిబంధనావళిని ఆమోదించడం అత్యవసరమనీ, దీనిని ఆమోదించడం నిశ్చయమైతే మరొక్కసారి ఆలోచన చేయవలసిందని కార్యనిర్వాహక వర్గం అన్ని రాజకీయ పక్షాలను, ముఖ్యంగా మిశ్రమ ప్రభుత్వాలలో ఉన్న పార్టీలను కోరింది. ఈ మేరకు కార్య నిర్వాహక వర్గం ఒక తీర్మానం చేసింది.

జబల్‌పూర్ సమస్యలు సంఘం అధ్యక్ష పదవికి రాజీనామా యిస్తూ శ్రీ సుహామాయి ప్రసాద్ సిన్హా చేసిన ప్రకటనను కార్య నిర్వాహక వర్గం ఆమోదించింది.

ఆయన రాజీనామా కారణాలు వివరిస్తూ, ఐక్య సంఘటనకు, సమన్వయ సంఘానికి తాము ఏకగ్రీవంగానే నాయకుడుగా ఎన్నుకోబడినప్పటికీ, సమన్వయ సంఘం పనితీరు, సంప్రదాయం నియమావళి వంటి ముఖ్య నిర్ణయాలు తమకు తెలియకుండానే జరిగిపోతున్నాయని శ్రీ సిన్హా అన్న ప్రకటనలో పేర్కొన్నారు.

కార్య నిర్వాహక వర్గం మరొక తీర్మానం చేస్తూ, డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ హత్యకు సంతాపం ప్రకటించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సుశాఖ—ప్రాజెక్టు వింగ్

ఎన్. ఎస్. కెనాల్‌సర్కిల్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా.

టెండరు నోటీసు

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సంబంధించి ఈ క్రింద ఇవ్వబడిన పనులకై రిజిస్టర్డు కాంట్రాక్టర్లను మండి పరియు ఇంజనీరింగ సంస్థలనుండి సీలుచేసిన టెండర్లు కోరబడుతున్నవి. పూర్తి వివరములు, టెండరు పట్టికలు, స్పెసిఫికేషన్లు మొదలగునవి, పబ్లిక్‌వర్క్సు శాఖ, సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా కార్యాలయములో పని 22—4—68 నుండి 23—4—68 వరకు, ఆఫీసు వేళలలో ఉదయము 11 గంటలనుండి సాయంత్రము 4—30 గంటలవరకు క్రింద నుదహరించిన పనుల కెదురుగానుండు మూల్యము. 'పే ఆర్డర్ అకౌంట్స్ ఆఫీస

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. చైత్ర శు. ద్వాదశి 1968 సం. ఏప్రిల్ 10 బుధవారం బుధ: ల దశ: సా. 7 0, సూర్యు తె. 4.1, సూర్యం: సా. 12.52 మొదలు 2.23 వరకు.

1968 సం. ఏప్రిల్ 11 గురువారం గురు: ప్రయాణదశ: సా. 4.35, ఉత్తర: రా. 2.7, సూర్యం: సా. 10 38 మొదలు 12.6 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము.

శ్రీ కీలకనామ సం. చైత్ర శు. ద్వాదశి బుధవారం

పుణ్యపురుషుడు

—:o:—

"లోక హితార్థ మవతరించి భావ పరంపరల వికాసమునందు అంతర్హితమైన వ్యక్తి స్వరూపము, అమరత్వమునుబడసి విరాజిల్లుచుండును

ప్రతిభాశాలురైన వ్యక్తులు మృతినొందినా వారి ప్రతిభ యంచే చిరంజీవత్వమును గలిగి యుండి జన్మ సాఫల్యమును విశదము చేయుదురు"

[illegible] ప్రపూర్ణ శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు 1927 లో [illegible] సాభిప్రాయ విశేషము [illegible] భావాలు. ఇవి [illegible] పురుషుని చరితార్థచరి [illegible] నిత్యోదార లక్ష్యానికి [illegible] రూపాలుగా భాసిస్తు [illegible]

[illegible] లందరివలె, [illegible] అంతర్ముఖుడు. పరోప [illegible] మందత్యం పరమావధిగా [illegible] వారివలె గాక మాట [illegible] చేతలుగా మలచిన మహా [illegible] కనుకనే ఆయన చిన్నినాటి [illegible] లేతగుండియలో తారట్లాడిన [illegible] భావాంకురాలు లక్ష్యశుద్ధితో [illegible] సముచిత సంకల్పానికై సాధన సమృద్ధితో సత్కార్యాలుగా కుసుమించి ఫలించాయి. ఈ సత్కార్యానికి ప్రధాన కారణం సాధన.

"స్వల్పారంభము నైనను మహాసంకల్పముతో ఆరంభించుట మానవ స్వభావము. మహాసంకల్పము చేసి కార్యారంభము చేసిననూ, సంకల్పసిద్ధికి విశాలాదర్శముల వలె సాధన సంపత్తియు అత్యంత ఆవశ్యకము" అని ఆయన మరొక సందర్భములో నిర్వచించారు.

'పురుషులందు పుణ్య పురుషులువేరయా' అన్న వేమన సూక్తిని మరికొంత మనసంచేస్తే పుణ్యపురుషులలోనూ విశిష్టులు మరికొందరున్నారని తోస్తుంది. శ్రీ పంతులుగారి కార్యకలాపాలు సింహావలోకనం చేసినప్పుడు ఆ విలక్షణతలు వేనకు వేలు ఆయనలో ఉన్నాయి. కొందరు ఏదోఘన కార్యంతల పెట్టిసాధించి కృతార్థులవుతారు. మరికొందరు పెద్దపనులు పెక్కింటిని సాధిస్తారు. పంతులుగారిలోని ప్రత్యేకత, అన్ని సదుద్యమాలకు అగ్రగ్రామలు కావడం, ప్రజ్ఞను సలుముఖాలుగా పరుగులు తీయించడం, అపూర్వ మధురాతి మధురఫలాలు సాధించడం.

ఆయన తలపెట్టిన ప్రతినని అద్వితీయం, ఆ [illegible] పొందిన [illegible] ఆయుష్మంతులు [illegible] కొన్నాయి; కాని "ప్రపంచ ప్రవృత్తియందు ప్రజలు వారి వారి వికాసవిలయనములకు వారే కర్తలని శ్రీకృష్ణుడు చేసిన మహోపదేశము సర్వకాల సర్వావస్థలకు అన్వయించు చున్నది. అంతరంగిక ప్రవృత్తికి అరుదూపమైన ఆచరణము మహాపురుషార్థ సిద్ధికి సాధనము. ఎవరి శుభస్థితికి వారే కర్తలు. ఆంధ్రులు శుభస్థితి బడయుటకు త్రికరణ శుద్ధిగా పాటుపడవలయును. వారి వ్యవహార పరత్వము ఆదరణ గౌరవములకు కారణము కాగలదు' అని దాదాపు అర్ధ శతాబ్ది క్రింపట ఆ దూర దర్శి చేసిన ఉపదేశామృతము ఆంధ్రావనికి నేటికి ఏనాటికీ మాననీయం.

జనవాలరేటు తగ్గింపు

కేంద్ర మంత్రి
శ్రీ బి. ఎన్. మూర్తి అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 : దేశంలో జనవాలరేటును 1000కి 42 నుంచి 25కు తగ్గించడానికి అన్ని విధాలా కృషిచేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ బి.ఎన్. మూర్తి నేడిక్కడ పేర్కొన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్. ఒ.) 20వ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ శ్రీమూర్తి, భారత్ అత్యవసర సమస్య జనాభా నిరోధం అని పేర్కొన్నారు. పోషించగల్గినంత మందికంటే ఎక్కువమంది జనం వుంటే ఆర్థికాభివృద్ధివలన ఫలితం శూన్యం అవుతుందని ఆయన అన్నారు.

ప్రపంచ ఆరోగ్య అభివృద్ధిలో భారత దేశం ఇతర దేశాలతో తాను ఒకటిగా భాగిస్తున్నదని శ్రీమూర్తి పేర్కొన్నారు. వైద్యం జీవశాస్త్రాల విషయంలో ఎన్నో మార్పులు వచ్చినవి. ఘనంది ముందు జీవపదార్థాల ఉత్పత్తినే అదుపుచేయుటం సాధ్యపడవచ్చు అని ఆయన అన్నారు.

పుట్టకురుపు వ్యాధి నివారణకు అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. త్వరలో ఈ వ్యాధి నివారించే మార్గం ప్రత్యేకం కాగలదని ఆశాభావం అంకురించింది. గుండె మార్పిడి శస్త్రచికిత్స జగత్ప్రసిద్ధ మయిపోయింది. వచ్చే దశాబ్దంలో శస్త్ర చికిత్సలలో ఇంకా ఎన్నో అద్భుతాలు సాధించబడవచ్చు.

ప్రస్తుత సమస్యలకు కొత్త వైద్య విధానాలను ప్రపంచ దేశాలు, ప్రపంచ ఆరోగ్య సంస్థతో కలిసి ఉపయోగించగలగటం—పైన భవిష్యత్తులో ప్రపంచ ప్రజల ఆరోగ్య పరిస్థితి అధారపడి ఉంటుంది అని శ్రీ మూర్తి అన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థకు, అన్నిదేశాలూ, సంస్థలు పూర్తి సహకారం అందజేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ వాత్సవ మృతికి సంతాపం

బాపట్ల, ఏప్రిల్ 8 : ప్రఖ్యాత సాహితీవేత్త, సుప్రదయ విమర్శకులు, అయిన శ్రీ యండమూరి సత్యనారాయణరావు ఆకస్మిక మృతికి సంతాపం వెలిబుచ్చుతూ స్థానిక తరుణ సాహితీ సమితి సమావేశంలో పలువురు ప్రసంగించారు. శ్రీ కె. వి. సత్యనారాయణాచార్యులుగారు శ్రీ వాత్సవతో తనకుగల పరిచయాన్ని ప్రస్తావించారు. శ్రీ పోలా ప్రగడసత్యనారాయణమూర్తిగారు, సాహిత్యోపాసకుడుగా, ఆకాశవాణి ప్రయోక్తగా సాహితీ విమర్శకుడుగా శ్రీ వాత్సవ ఎటువంటి వ్యక్తో, వివరించారు.

ధానుపిళ్లేకు వీడ్కోలు

(1 వ పేజీ తరువాయి)

ఎక్కారు.

గవర్నర్ అస్వస్థతగా ఉన్నందున, ఆయన విమానం ఎక్కేందుకు ఒక చిన్న లిఫ్ట్‌ను ఏర్పాటు చేశారు.

హైదరాబాదులోని గుండెజబ్బు నిపుణుడు డాక్టర్ బి. కె. నాయక్ గవర్నర్‌వెంట వెళ్లారు.

హైదరాబాదునుంచి మధురై, తిరువేంద్రంల మీదుగా కొలంబో వెళ్లే ఇండియన్ ఏర్‌లైన్స్ 'అవ్రో' విమానంలో గవర్నర్ బయలుదేరి వెళ్లారు. ఈ విమానం మద్రాసులోని విమానంబాకం విమానాశ్రయంనుంచి రెండు గంటలు ఆలస్యంగా ఉదయం 11.35 గంటలకు బయలుదేరి వెళ్లింది.

గవర్నర్ బృందం విమానంనుంచి బయటకు రాలేదు. విమానాశ్రయంలో విమానం ఆగిపోయినందుతనేపు గవర్నర్‌కు సౌకర్యంగా ఉండేందుకు విమానంలో ఒక ప్రత్యేక కూలింగ్ ఏర్పాటు చేశారు.

ఇంజన్‌కు సంబంధించిన ఒక పరికరం పనిచేయడంలో లోపం ఏర్పడినందున యీ విమానం ఆలస్యంగా బయలుదేరినట్లు తెలిపారు.

త్రివేండ్రానికి రాక

త్రివేండ్రం, ఏప్రిల్ 9 : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పట్టంతానుపిళ్లే ఆయన సతీమణి శ్రీమతి పద్మమ్మ తానుపిళ్లే హైదరాబాద్ నుంచి నేడిక్కడికి విచ్చేశారు. స్నేహితులు, అభిమానులు చాలా మంది వారికి అప్యాయపైన స్వాగతం ఇచ్చారు.

శ్రీ తానుపిళ్లే ఏప్రిల్ 11వ తేదీన గవర్నర్ పదవి నుంచి విరమిస్తారు.

త్రివేండ్రం మేయర్, జిల్లా కలెక్టరు తానుపిళ్లేకు పూలమాల వేశారు.

దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

పంథొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్థం విక్షిప్తమైంది. ఈ ఉత్తరార్థంలో సాహిత్యానికి, కళలకు, సంఘ సేవకు జీవితం అంకితం చేసిన మహావిద్వాంసులు, కళాకారులు, సమాజ పురుషులు మన దేశంలో అవతరించారు. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు అలాటి విద్వచ్ఛేఖరులలో ఒకరు. ఆయన సంస్కృత ఆంధ్ర సాహిత్యాలను, భారతీయ తత్త్వశాస్త్రాలను మథించినట్టివారు. ఆయన బహుముఖ ప్రజ్ఞావంతుడైన విద్వచ్ఛేఖరుడే కాక జాతి నిర్మాత కూడ. ఆయన అత్యున్నత దేశభక్తి, అత్యుదార చారిత్యోత్సాహం కలవారు. ఈ రెండు గొప్ప గుణాలు, మాతృభూమి సేవకు స్వాతంత్ర్య సమానత్వ సౌభ్రాతృత్వాలనే ప్రజాస్వామ్య సిద్ధాంతాలను సాధించడానికి, వానిని మనకు అందించడానికి ఆయన తన యావజ్జీవితాన్ని అంకితం చేసేట్టు చేశాయి.

శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు శివపారమ్యం అంగీకరించే సనాతన ఆరాధ్య శైవ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినప్పటికీ సర్వమత సామరస్య భావం కలవారు, సంస్కారప్రియులు. కనుకనే, సంఘ సంస్కరణ, అస్పృశ్యతానివారణ, కులభేద నిర్మూలన మొదలయిన విషయాల ఎడల ఆయన దృష్టి సామరస్యధార మయినది. ఆయన పెక్కు హరిజన పాఠశాలలకు పోషకుడు. సంఘంలో సనాతన సంకుచిత మత అసహనానికి లోనై ఇదుమలు పడిన దళితవర్గాల సముద్ధరణకు ఉదారంగా ధనసహాయం చేశారు.

ఈ ఆంధ్ర మహాపురుషుని జీవితం యువతరాల వారికి మహోజ్జ్వలమైన దీపం. ఆయన సామాన్యమైన మధ్య తరగతికి చెందిన వారైనప్పటికీ, ఆయన జీవితంలో సంభవించిన అసాధారణ సంఘటనలు ఆయనను ఉన్నతస్థాయికి తీసుకొని వెళ్లాయి. శ్రీ నాగేశ్వరరావుగారు కృష్ణా జిల్లాలోని ఒక కుగ్రామం ఎలకుర్రులో జన్మించారు. ఆయన తండ్రిగారు గొప్ప పండితులు. మంత్ర శాస్త్రజ్ఞులు. నాగేశ్వరరావుపంతులుగారి చిన్ననాటివిద్యాభ్యాసం బందరులో జరిగింది. ఆయన సంస్కృత ఆంధ్రాలలో మంచి వుత్పన్నతలో, భారతీయ తత్త్వశాస్త్రాలలో లీలమైన జిజ్ఞాసతో జీవికలో ప్రవేశించారు. నూతన వృత్తిఅన్వేషణలో బొంబాయి చేరారు. ఆయనలో కలిగిన నూతన భావ వికసనం, సాహసదీప్తి అన్నివ్యాపారాలను హరించే అమృతాంజనమనే నూతన అవుషధాన్ని తయారుచేసి విక్రయించడానికి దారితీశాయి. అమృతాంజనం త్వరలో దేశమంతటా విఖ్యాతి గాంచింది. ఈ విఖ్యాతే పంతులుగారిని ఈ సాధన సంపత్తివల్ల కలిగిన శక్తిని పత్రికారచన, సాహిత్య గ్రంథాల ప్రచురణవంటి ఇతర విషయాలకు వినియోగించడానికి ప్రోత్సహించినదనం నిజమని నేను భావిస్తున్నాను.

శ్రీ పంతులుగారు బొంబాయిలో ఆంధ్ర పత్రిక దినపత్రికను ప్రారంభించడంతో దేశభాషా పత్రికా రచనలో నవశకానికి నాంది పలికారు. ఆంధ్రపత్రిక దినపత్రికగా అవతరించడం ప్రపంచ యుద్ధానికి ముందు. దిన పత్రిక ప్రారంభపు రోజులలో ఆర్థికంగా నష్టపడినప్పటికీ, క్రమంగా, పాఠకులను పుంజుకుంది. అంతవరకు తెలుగులో మంచి వార్తలను అందించే పత్రికలేనిలోపం ఆంధ్ర పాఠకులకు తీరింది. ఆంధ్రపత్రిక విజయంతో ఉత్సాహితులైన పంతులుగారు పత్రికను బొంబాయి నుంచి మద్రాసుకు తరలించారు. ప్రథమ ప్రపంచ యుద్ధం ప్రారంభం కావడం వల్ల, మాతృభాషలో వార్తలు, వ్యాసాలు చదవాలని ప్రజలలో ఆసక్తి పెరగడం వల్ల ఆంధ్ర పత్రిక సర్క్యులేషన్ విశేషంగా పెరిగింది. ఆర్థికంగా కొంత డెబ్బు తిన్నప్పటికీ పంతులుగారు అచంచలదీక్షతో ఆంధ్రపత్రిక ప్రచురణను కొనసాగిస్తూ, పత్రికనువిజయవంతంగాను లాభదాయకంగాను చేశారు. ఆయన మంచి వ్యాసాలను, తదితర రచనలను బాగా పారితోషికమిచ్చేవారు. పత్రికను ఉన్నత ప్రమాణంలో నడిపారు. ఆంధ్రపత్రిక వారపత్రిక, ఏటా తెలుగు సంవత్సరాదినాడు ప్రచురించబడే సంవత్సరాది సంచిక వర్ణచిత్రాలతో, గొప్ప విద్వాంసుల, పరిశోధకుల, కవుల, కథకుల అమూల్య రచనలతో ఆంధ్రరాష్ట్రంలోని వర్తమాన సంఘటనల సాంస్కృతిక సమీక్షలుగా సేవ చేస్తున్నవి.

శ్రీ పంతులుగారు 1924లో, సుప్రసిద్ధ కాకినాడ కాంగ్రెసు మహాసభల సందర్భంలో భారతి సాహిత్య మాసపత్రిక ప్రచురణ అనే తక్కిన లలిత కళలుగూడ తగుపోషణపొందాయి. మరొక మహాకార్యం ప్రారంభించారు. ఈ మాసపత్రిక పెక్కు యువరచయితలను, కవులను, కళాకారులను ప్రోత్సహించి, వారు అధునిక తెలుగు సాహిత్య శిఖరాని అందుకొనేట్టు చేసింది. ఆయన ఎందరో అజ్ఞాత కవులను, దేశ సేవకులను, రచయితలను, వారి రచనలను, గ్రంథాలను ప్రచురించడం ద్వారాను వారికి పెద్ద పెద్ద సాహిత్యవేదికలు ఇవ్వడం ద్వారాను ప్రోత్సహించి, పోషించారు. మన కాలంలో ఉత్తమమైనవని ఖ్యాతిపొందిన కావ్యాలు, కథలు, నవలలు కొన్ని ఈ భారతి పత్రికలో ప్రచురితమైనవే. భారతిలో తమ రచన పడితేనే చాలు అని రచయితలు భావించే టంతగా ఈ మాసపత్రిక సాహిత్య స్థాయిని నిర్వహించింది.

యువ జనులకు విజ్ఞానదాయకాలైన గ్రంథాలను ప్రచురించాలనే గొప్ప అభిప్రాయం పంతులుగారికి ఉండేది. ఆయనకు విజ్ఞాన శాస్త్రంలో శ్రద్ధాశక్తులు ఉండడం వల్ల భారతిలో ప్రజలకు అర్థమయ్యే విధంగా విజ్ఞానశాస్త్ర విషయ వ్యాసాలను చిత్రాలతో సహా ప్రచురించి రచయితలను ప్రోత్సహించారు. శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారు లోగడ ప్రచురించిన ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం మూడు సంపుటాలను చక్కగాను, సచిత్రంగాను పునర్ముద్రించడమనే మహా కార్యాన్నీకూడా ఆయన పూనుకున్నారు. భారతీయ భాషలలో విజ్ఞాన సర్వస్వాన్ని తొలిసారిగా ప్రచురించిన వారు పంతులుగారే. మహామేధావి, విజ్ఞాన సేవాసక్తులు అయిన శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారు విజ్ఞాన సర్వస్వాన్ని మరాఠీ, తెలుగు—రెండు భాషలలో ప్రచురించడానికి తలపెట్టి, రెండు సంవత్సరాలలో అపారమైన విషయాన్ని సేకరించి వర్ణక్రమానుసారంగా విజ్ఞాన సర్వస్వం మూడు సంపుటాలు ప్రకటించారు. శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు, శ్రీ లక్ష్మణరావుగారికి సమకాలికులు. విజ్ఞాన సర్వస్వ ప్రచురణ విషయంలో గాడమైన శ్రద్ధను చూపడం మాత్రమేకాక, అనాహతము, అజంతావంటి వివిధ విషయాలపై కలకాలం వర్ధిల్లే కొన్ని వ్యాసాలు కూడా వ్రాశారు. శ్రీ లక్ష్మణరావుగారు కీర్తిశేషులయిన తర్వాత, శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు విజ్ఞాన సర్వస్వ ప్రచురణ బాధ్యతను స్వీకరించి రెండు సంపుటాలను అతిరమణీయంగా చిత్రాలతో పునర్ముద్రించారు. పంతులుగారి నిర్యాణంతో విజ్ఞాన సర్వస్వం తక్కిన సంపుటాల ప్రచురణ ఆగిపోయింది. కాని, ప్రచురితమైన రెండు సంపుటాలు శ్రీ లక్ష్మణరావుగారి అసదృశ నిర్వహణశక్తి మహా జాతీయ నాయకులు శ్రీ పంతులుగారి అద్వితీయ నిర్మాణశక్తికి తార్కాణాలు.

శ్రీ పంతులుగారి ప్రధాన కార్యరంగం పత్రికా రచన, తెలుగు సాహిత్య గ్రంథాల ప్రచురణ అయినప్పటికీ ఆయనకు సమకాలపు దాదాపు అన్ని అభ్యుదయ ఉద్యమాలతోను సంబంధం ఉండేది. కుగ్రామాలలోను గ్రంథాలయాలు స్థాపించడానికి ఆయన చేయూత నిచ్చారు. ఆంధ్రప్రాంతంలో ప్రతి పట్టణాలయానికి ఆంధ్రపత్రిక ప్రతి పంపేవారు. పంతులుగారు ప్రోత్సహించిన, స్థాపించిన గ్రంథాలయాలు ఆయన పేరుతో నేటికీ ఆంధ్ర దేశంలో ఎన్నో కనిపిస్తాయి.

ప్రకృతి వైద్యానికి కూడా శ్రీ పంతులుగారు ఎంతో ప్రోత్సాహమిచ్చారు. ఆయన ప్రకృతి చికిత్స పొందేవారు. ఆయన ప్రకృతి చికిత్సా విధానం సమర్థతను విశ్వసించేవారు. ఆంధ్రలో ప్రకృతి చికిత్సను ప్రోత్సహించడానికి జరిగిన పెక్కు మహాసభలకు, సమావేశాలకు ఆయన అధ్యక్షత వహించారు.

శ్రీ పంతులు గారికి నాటకాలంటే తగని ప్రేమ. దేశంలో నాటక ప్రదర్శనం చక్కగా జరగడానికి వీలున్నా రంగస్థలం లేని కొరత చూచి ఆయన ఎంతో వ్యయంతో ఆధునికమైన సకలమైన లైటింగు, తక్కినవిద్యుత్సాధనాలతో అత్యధునాతనమైన శాశ్వత నాటక రంగస్థలాన్ని ఆంధ్రదేశ సాంస్కృతిక రాజధాని, నాటక రాజధాని అయిన విజయనాడలో నెలకొల్పారు. దీనిపేరు దుర్గా కళామందిరం.

ఈ సాహిత్య చిత్రకళా మహాపోషకులైన శ్రీ పంతులుగారిపట్ల సంగీతం మొదలయిన తక్కిన లలిత కళలుగూడ తగుపోషణపొందాయి.

ఆయన గ్రామాలలోని చేతవనులవారి కళాకౌశలాన్నిగూడ గుర్తించారు. ఆయన వారి కళాత్రైపుణ్యాన్ని ప్రశంసించడం మాత్రమే కాక తమ వ్రాలికలద్వారా వారికి విశేషమైన ప్రచారం కలిగించి, ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహించారు.

శ్రీ పంతులుగారు ఆంధ్రలో రాజకీయ నాయకత్వాల తగాదాలను తొలిగించి, వారి మధ్య అనుసంధానశక్తిగా వ్యవహరించడమే కాక, ప్రాంతీయాభిమానాలతోగాని మతాభిమానాలతోగాని ఇతరవిధాలగాని పెద్ద రాజకీయ సంఘర్షణలు చెలరేగినప్పుడు, ప్రశాంత చిత్తతోను, కలవరపాటన్నదే లేకుండాను ప్రవర్తిస్తూ, ఇతరులకు మార్గప్రదర్శకత్వం వుండేవారు. ఆయన ఎప్పుడూ ఉదాత్తుడై తలఎత్తుకొనే వుండేవారుగాని, సంకుచితత్వానికి, స్వప్రయోజనానికి తలవంచక సుదూర ప్రాముఖ్యంగల నిర్ణయాలు చేసేవారు. సంకుచితత్వంతో ఆలోచించే వారికి ఎంతో దూరంగా ఉన్నతస్థాయిలో వుండేవారు. దీనికి ఉదాహరణ సుప్రసిద్ధమైన శ్రీ బాగ్ ఒడంబడిక. ఈ ఒడంబడిక అప్పుడు విజృంభించిన రాజకీయ ముఠా బేధాలకు శాశ్వతంగా స్వస్తి వచనం పలికింది. ఈ ఒడంబడిక, ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి, నేటి ఆంధ్రప్రదేశ్ అవతరణకు మూలబంధ మయింది.

శ్రీ పంతులుగారు గుప్త దానాలకు పెట్టింది పేరు. ఇటాటి గుప్తదానాలు ఆయన ఎలాటి పక్షపాతమూ లేక అందరికీ చేశారు. ఆయన తనవద్దకు వచ్చినవా రెవరికీ—వారు స్కూలు ఫీజుకోసం వచ్చిన విద్యార్థులయినా, ఏదో ఉద్యోగంకోరి వచ్చిన కాంగ్రెస్‌వాది అయినా, లేక శక్తిసామర్థ్యాల వరిగణన కోరివచ్చిన రచయిత అయినా—పూరికోవే పంపలేదు.

పలువురు సమరాలిక మహావిద్వాంసులాడా జాతి నిర్మాతలలాగా శ్రీ పంతులుగారు కూగ, పూర్ణపురుషులు. కరుడు కట్టిన, మార్పు కోరని యుగంలో నివసించినా, పంతులుగారు నూతనత్వంపట్ల, సుదూర పరిణామాలపట్ల, నిజమైనశ్రద్ధ, దూరదర్శిత్వం కలవారు. వీటికి సమాదుదాహరణగా కృష్ణా గోదావరీజలాల ప్రయోజన పారమ్యం గురించి ఆయనకున్న అద్వంద్వమైన శ్రద్ధను పేర్కొనవచ్చు. ఈ ఇరవయ్యో శతాబ్ది ప్రారంభంలోనే, అనగా ఈ శతాబ్దం రెండవ దశకంలోనే ఆయన ఆంధ్రదేశంలోని నదీజలాలను క్రమబద్ధంగా సర్వేచేయించి, మ్యాపులతోసహా పెక్కువ్యాసాలను ప్రచురించారు. కృష్ణా గోదావరీ నదులకు సర్ ఆర్థర్ కాటన్ ఆనకట్టలు కట్టినా, ఈ నదీజలాలను పూర్తిగా వినియోగించుకోడమనే మహాకార్యం మిగిలే వుంది. బహుశాస్త్రసాధకమైన డాములు, నీటి వనరు పథకాలు ఆంధ్రప్రజలకు పూర్తిగా అప్పటికి తెలియలేదు. అలాటి సమయంలో పంతులుగారు ఈ పథకాలపై తమ పత్రికలలో విపులంగా వ్యాసాలు ప్రకటించి ప్రజలకు తెలియజేశారు.

ఆ మహాపురుషుని బహుముఖ ప్రజ్ఞకు, బహుముఖ సేవకు ఇదొక అల్పాల్పమైన కానుక. ఆయన జీవితం మహాకార్య సంపూర్ణం. ఆయన సాధించిన విజయాలు ఆయన మహాసాధన ఫలితాలు. ఆయన ఉత్సాహం ఇతరులను ప్రోత్సాహితులను చేసింది. ఆయనసేవ శ్రమ ఎరుగనిది. ఆలాటి మహాపురుషుని యువతరంవారు శాశ్వతంగా స్మరించాలి. పంతులుగారి జీవితంలోని ఉజ్వల ఘట్టాలు సాహసోత్సాహాలకు నిలయమై, నేటి వారికి మార్గదర్శకం కాగలవి ఎన్నో వున్నాయి. దురదృష్టవశాత్తు అని యువజనుల ప్రయోజనంకోసం, తర్వాతి తరావారి లాభం కోసం సంకలితం కాలేదు.

శ్రీ నాగేశ్వరరావు పంతులుగారి సన్నిహితులు, ఆయన జీవితంలోని సంఘటనల, ఉదంతాల ప్రామాణికమైన వివరాలు సేకరించి యువతరావారి ప్రయోజనంకోసం వాటిని ప్రచురించడంలో తోడ్పడుతారని ఆశిస్తున్నాను.

లేఖ:
బస్సు రేట్లు పెంపుదల

ఆర్యా!

1963 లో ఒకసారి శ్రీ గురుమూర్తి రవాణా మంత్రిగా వుండగా బస్సురేటు పెంచవలెననే సూచన వచ్చింది. అందుపై ప్రజానీకం ఉవ్వెత్తుగా వ్యతిరేకించిన ఫలితంగా ఉసంహరించుకున్నారు.

12—2—68 నుండి 28—3—68 వరకు జరిగిన శాసన సభ బడ్జెటు సమావేశంలో మోటారు వాహనాల మీద పన్నులు పెంచుచూ శాసనం చేయడం జరిగింది. ఆ సందర్భంగా వాహనాల మీద పన్ను ప్రయాణికులమీద పడకుండా వుండే విధంగా వుండాలెనని సవరణ ప్రతిపాదించాం. మాకు ఆ వుద్దేశం లేదని ప్రభుత్వం అర్థాంగీకారం తెలియజేశారు కూడా. ఇంకా ఈ బిల్లువల్ల ఒక కోటిరూపాయలకన్నా ప్రభుత్వానికి రాదని మోటారు యజమానుల కోవుచేసుకోవడం యేమిన్యాయమని మమ్ము ప్రభుత్వం నుండి ఎత్తిపొడిచారుకూడా. చివరకు శాసనం అయింది.

ఎసెంబ్లీ సమావేశం 27—3—68లో ముగిసింది. 28—3—68 తేదీతో ప్రభుత్వం రవాణా కమిషనరును ఆదేశిస్తూ ప్రయాణికులను మోసే బస్సులలోని ప్రయాణికులపై రేటు పెంచివేయుతూ ఆదేశం (డైరెక్టివు) జారీచేశారు. శాసనసభ సమావేశం ముగియగానే ఇది చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఎసెంబ్లీని మభ్యపెట్టడం కాగలదు.

ఈ పెంచడం అత్యంతదారుణంగా పెంచారు. ఇదివరకు స్టెళ్ళ కొంతలలో వుండేది, కిలోమీటరులుగా మార్పుచేశారు. కావున ఆ కొలమానంపై ఆధారపడి అంచనావేశాం అన్నారు. ఎక్కడో నేషనలు హైవేసులో తప్ప, రాష్ట్ర రోడ్డులమీదగాని, జిల్లారోడ్డులమీదగాని ఈ కిలోమీటరు కొంతదూరాన్ని వేసినవి చాలా అరుదుగా వున్నవి.

ఈ పెంపకం ఈవిధంగా చేస్తూ ప్రకటించారు. 1. హైదరాబాదు—సికిందరాబాదు నగరాలలో రెండు కిలోమీటరులకు ఒక స్టేజివంతున నిర్ణయించి మొదటి స్టేజికి పది పైసలు, రెండవ, అటుతరువాత ప్రతి స్టేజికి అయిదు పైసలు వసూలు చేయబడును. వీటికి కనిష్ఠ గరిష్ఠ ధరలుఅంటూ లేవు.

2. హైదరాబాదు—సికిందరాబాదు నగరాలు కాకుండా పట్టణ బస్సులలో రెండు మీటర్లకు తగ్గని దూరానికొక స్టేజినిర్ణయించబడునని మొదటి స్టేజికి 8 పైసలు, తర్వాత ప్రతిస్టేజికి ఆరుపైసలు విధింపబడుతున్నారు. వీటికి కనిష్ఠ గరిష్ఠ ధరలుఅంటూ లేవు.

3. (1) తిరుమల తిరుపతి ఘాటు రోడ్డుపై ప్రతి కిలోమీటరుకు ఆరుపైసలు వసూలు చేయబడును. (2) ఇతర ఘాటు రోడ్డుల్లో ప్రతికిలో మీటరుకు నాలుగు ముప్పావుపైసలు వసూలు చేయబడును. ఆరుకిలోమీటర్లు, కనిష్ఠ దూరంగా నిర్ణయించి, దానిపై గరిష్ఠ రేటు 30 పైసలు వసూలు చేయబడును. అంటే 30 పైసలకు తగ్గే టిక్కెట్టు వుండదు.

(3) ఇప్పూరు, వెంకటాచలంచంద్రపురం రూటులోను, కావలి—భద్రాచలం — రూటులోను, కావలి—దుమ్మగూడెం రూటులోను, భద్రాచలం—వెంకటాపురం రూటుల్లోను, ఈ ఏజన్సీ రూట్లల్లో ప్రతి కిలో మీటరుకు నాలుగు పైసలు వసూలు చేయబడును. పదికిలోమీటరుల దూరం వరకు ఎంతదూరం ప్రయాణం చేసినా 40 పైసలు కనిష్ఠ రేటుగా నిర్ణయించబడింది.

4. పై అన్నిరూట్లు కాకుండా జిల్లాలోని సాధారణ రూటులల్లో ప్రతికిలో మీటరుకు మూడున్నర పైసలుగా నిర్ణయించారు. 12 కిలోమీటరుల వరకు కనిష్ఠ ధర 40 పైసలుగా నిర్ణయించారు.

రేటు అంచనా పది పైసలు కాకుండా అయిదు పైసలు ఉంటవని అయిదు పైసలుకు పైనగాని ఎక్కువగాని రెండున్నరపైసలుండే అయిదు పైసల క్రింద లెక్కింపబడునని, తక్కువ ఉంటే మినహా యించబడునని అన్నారు.

ప్రత్యేక ఉత్సవాలకు— తిరునాళ్లకు—సందర్భాలలో నడుపు బస్సులకు ఒకటిన్నర

(మిగతా 5 వ పేజీలో)

తుపాకి ధర్మం : 63

గుండెగల దొంగ

రచన: శ్రీ హారీ బిషప్

డిల్లాన్:—నీవు కొలరాడోకు తప్పించుకు పోయావు. అప్పుడు ఏమవుతుంది? దీక్షా స్మృతి వుందె దానికి సరిహద్దులు లేవు. దాని చేతులు వున్నాయి, అవి చాలా పొడుగయినవని చెప్పాడు. వేన్ హార్టిన్, ఇంతలో నేను నిన్ను చేరుకుంటాను.

వేన్‌హార్టిన్:—ఆదే. నా అభ్యర్థనం నిల్గా వుంటే అల్లా. మ్యాట్‌డిల్లాన్, నువు మొదలెట్టు.

హఠాత్తుగా మ్యాట్‌డిల్లాన్ ఒక విచిత్ర సంక్రమణం చేసి, వేన్‌హార్టిన్ రెండు కాళ్లకు బంధించాడు.

అంతలో అంతా జరిగిపోయింది. వేన్ హార్టిన్ పిస్తోలు పేల్చాడు.

దినఫలం

నూతన వ్యవహారాలకు : ఏప్రిల్ 10 బుధవారం—సాయంత్రం గం. 7—0 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. 11 గురువారం—సాయంత్రం గం. 4—35 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: ఏప్రిల్10 బుధవారం—సాయంత్రం గం. 7—0 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది కాదు. (స్థిరయోగం సామాన్యం). 11 గురువారం— సాయంత్రం గం. 4—35 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం సామాన్యం మాతంగ యోగం మంచిది).

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనింపవలెను).

జన్మదినఫలం : ఏప్రిల్ 10—ఈ సంవత్సరం వృత్తివ్యాపారాల్లో మీరు అనుకొనేది ఒకటి, జరిగేది మరొకటి కావచ్చును. కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని కవ్వించి కలహప్రసంగం తీసికొని రావడానికి ప్రయత్నిస్తారు. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. ఉద్యోగంలో మార్పులకోసం ప్రయత్నం చేయడానికి యిది సమయంకాదు. అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు

10_4_1968 బుధవారం

శక సం. 1890 చైత్ర మాసం 21

మేషం

వృత్తివ్యాపారాల్లో మీ కార

మైసూరు దొంగనోట్ల ముద్రణ కేసులో మంత్రికి లాలూచి

శాసనసభలో రభస: ఇంతవరకు 177 కేసులలో 170 మంది అరెస్టు

బెంగుళూరు, ఏప్రిల్ 9: మైసూరు రాష్ట్రంలో దొంగనోట్ల ముద్రణ కేసుల సందర్భంగా ఇంతవరకు 170 మందిని అరెస్టు చేశారు. దొంగనోట్ల ముద్రణకై 177 కేసులు నమోదు చేయబడినవి.

దొంగనోట్ల ముద్రణకు సంబంధించిన ఒక కేసులో ఒక మంత్రికి లాలూచి కలదని, మరికొన్ని కేసులలో కాంగ్రెసువారికి, ఇతర పార్టీ కమ్యూనిస్టులకు కూడా లాలూచీకలదని నిన్న శాసనసభలో చర్చ సందర్భంలో వెల్లడి అయినప్పుడు సభ్యుల మధ్య తీవ్ర దోరణిలో వాగ్యుద్ధం జరిగింది. సుమారు రెండుగంటల పాటు గందర గోళ స్థితి నిర్వడింది.

ముగ్గురు సభ్యులను బయటకు వెళ్లవలసిందిగా సభాపతి ఆదేశించారు. ఇద్దరు సభ్యులు నిరసన తెలిపి వెళ్లిపోయారు.

మూడవసభ్యుడు వెళ్ళలేదు. సభను కూడా వెళ్లిపోవలసిందిగా పట్టుపట్టలేదు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఒకప్రశ్నకు రాష్ట్ర వ్యవహారాలమంత్రి శ్రీ ఆర్. ఎస్. పాటిల్ సమాధానమిచ్చిన సందర్భంలో సభలో ఆవేశపూరితమైన దృశ్యాలు కనిపించాయి.

దొంగనోట్ల ముద్రణ కేసులలో కొంత మంది కమ్యూనిస్టులు కూడా అరెస్టు అయినారు. శ్రీ పాటిల్ ప్రకటించగా సభలో ఉద్రిక్తత నిర్వడింది.

అరెస్టు అయిన కోవరేటివ్ సొసైటీ పత్రులలో కాంగ్రెసువాదులు వున్నారా అని శ్రీ ఎస్. ఎస్ కృష్ణన్ (మితవాద కమ్యూనిస్టు) అడిగారు

అరెస్టు అయిన వ్యక్తుల పేర్లు జాబితాను ప్రకటించాలని ఇద్దరు కమ్యూనిస్టు సభ్యులు మంత్రిని నవాలు చేశారు. మంత్రి తన ఆలోచనకు తక్షణం ఉపసంహరించుకోవాలని ఈ సభ్యులు పట్టుబట్టారు. సభ్యులు తమ స్థానాలలో కూర్చోవలసిందిగా సభాపతి విజ్ఞప్తి చేశారు. వారు కూర్చోకుండా మంత్రిని నిలదీస్తూ వాదించడం కొనసాగించారు.

సభను విచిత్ర వేళవలసంగిగా సభాపతి వారిని ఆదేశించారు. అప్పటికీ వెళ్లకుండా ముగ్గురితో వాదిస్తూ తుదకు నిరసనగా సభ నుండి నిష్క్రమించారు. వీరితోపాటు మరి కొందరుమంది ప్రతిపక్ష సభ్యులుకూడా వాకౌట్ చేశారు.

రాష్ట్ర వ్యవహారాలమంత్రి శ్రీ ఆర్. ఎస్. పాటిల్ ఒక ప్రకటనచేస్తూ దొంగనోట్ల ముద్రణ కేసులో 170 మందిని అరెస్టు చేశారని, ఒకరికి శిక్షపడిందని 90 కేసులు విచారణలో కలవని చెప్పారు.

అరెస్టు అయినవారిలో ఒక కాంగ్రెస్ మాజీ శాసనసభ్యుడు, ఇద్దరు పార్లమెంటు సభ్యులు, ఒక ప్రభుత్వోద్యోగి, ముగ్గురు కోవరేటివ్ సంఘాల సభ్యులు, ఒక పోలీసు, ఒక మత సంస్థ సభ్యుడు వున్నారని మంత్రి తెలిపారు

వీటిలో ఒక కేసులో ఒక మంత్రి సంబంధం కలదని కొంతకాలంక్రితం ఒక సభ్యుడు ఆరోపించిన కేసుదాన్ని గురించి ప్రతిపక్షసభ్యులు ప్రశ్నించారు. దీనిపై దర్యాప్తు జరుగుతున్నదా అని అడిగారు.

ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప సమాధానమిస్తూ వివరాలు తెలియవలసి వుందని తాను ఆ సభ్యుని కోరానని ఆయన ఒక నెల గడువు అడిగారని అందుకు తాను సమ్మతించానని వివరాలు అందినతర్వాత తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

దొంగనోట్ల ముద్రణ కేసుల దర్యాప్తులో కొందరు మంత్రులు జోక్యం చేసుకుంటున్నారని ఒక సభ్యుడు ఆరోపించారు. ఆరోపణలను నిరసిత పూర్వకంగా ఇస్తే తాను దర్యాప్తు జరుపుతానని మంత్రి శ్రీ పాటిల్ చెప్పారు.

దొంగనోట్ల ముద్రణ కేసులు చిత్రదుర్గ, ధార్వార్, బిజాపూర్, దక్షిణ కెనరా, తుంకూర్, ఉత్తర కెనరా, రాయచూర్, కోలార్ మైసూర్, బళ్ళారి, షిమోగా, గుల్బర్గా జిల్లాలకు సంబంధించినవని మంత్రి ప్రకటించారు.

చైనా నడిగడ్డ నుంచి దొంగనోట్లు పంపిణీ అవుతున్నవని ఒక సభ్యుడు పేర్కొనగా తాను దర్యాప్తు జరుపుతానని శ్రీ పాటిల్ తెలిపారు.

ఒక మాజీ ఉపమంత్రి 3613 రూపాయల ఖరీదు గల పట్టువీర, తదితర వస్త్ర సామగ్రిని ప్రభుత్వానికి తిరిగి అప్పగించనందున ఆయనపై కోర్టులో దావా వేసినట్లు శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటించారు.

అగ్ని ప్రమాదాలలో ముగ్గురి మృతి

శ్రీకాకుళం బిల్లులో సంఘటన

హైదరాబాదు, ఏప్రిల్ 8: శ్రీకాకుళం బిల్లాలోని రెండు గ్రామాలలో గత శని, ఆదివారాలలో అగ్ని ప్రమాదాలు సంభవించగా ముగ్గురు చనిపోయారు. వీరిలో 80 ఏళ్ల ముదుసలి కూడా ఉంది.

శనివారం నాడు లింబోట గ్రామంలో జరిగిన ప్రమాదంలో 250 తాటాకుల ఇళ్లు కాలిపోయాయి. ఇక్కడే ముదుసలి చనిపోయింది. అతి గొరిపట్నంలో ఆదివారం నాడు జరిగిన ప్రమాదంలో గాయపడిన ఇద్దరు చనిపోయారు.

—:o:—

విజయవాడ రైల్వే డి. ఎస్. సెలూన్ లో దొంగతనం

రాజమండ్రి, ఏప్రిల్ 8: రైళ్లలోను, రైల్వే స్టేషన్‌లలోను దొంగతనాలు చేసేవారు దక్షిణ మధ్యరైల్వే విజయవాడ డివిజనల్ సూపరింటెండెంట్‌కు చెందిన ప్రత్యేక సెలూన్‌లో కూడా దొంగతనం చేశారు.

ఈ ప్రత్యేక సెలూన్‌ను యిటీవల వాల్తేరులో సైడింగ్‌లో ఉంచగా, దానినుంచి డైనమోను దొంగిలించారని డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ యస్. ఎ. వి. శాస్త్రి ఈ మధ్య యిక్కడ జరిగిన రాజమండ్రి స్టేషన్ సలహా సంఘ సమావేశంలో చెప్పారు.

రైళ్లలోను, స్టేషన్‌లలోను దొంగతనాలు హెచ్చుతున్నాయని యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ శాస్త్రి చెప్పారు.

—:o:—

మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాల నోటీసులు

ఆంధ్రప్రభుత్వానికి అందలేదని వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 8: నది జలాల వివాదంపై మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రిజిస్టర్ నోటీసులు పంపినట్లు, నోటీసు అందినట్లు యీ ప్రభుత్వాలు నుంచి నేడు మేము ఆంధ్ర ప్రభుత్వానికి నోటీసు ఏదీ అందలేదు. (యు. ఎన్. ఐ.)



సెరింగ్ సిరాల్లలోని ఒక ప్రాచీన బుద్ధ దేవాలయంలో బుద్ధ విగ్రహాన్ని తొలగించి, మాహోసీటుంగ్ విగ్రహాన్ని స్థాపించారని టాస్ వార్త

బీహారు టీచర్ల 20వ రోజు సమ్మె

సచివాలయం ముందు బైఠాయింపు

సత్యాగ్రహం: అరెస్టులకు గురి

పాట్నా, ఏప్రిల్ 8 — బీహారులో వేలాది పెంపుదలను కోరుతూ గత 19 వ తేదీ నుంచి సమ్మెచేస్తున్న ఉపాధ్యాయులలో 636 మంది నేడు సచివాలయం ముందు బైఠాయింపు సత్యాగ్రహంచేసి అరెస్టులకు గురి అయ్యారు.

వారితో అఖిలభారత సెకండరీ టీచర్ల సంఘం కార్యదర్శి శ్రీ బృందా ప్రసాద్ రాయి, నరేంద్ర (ఎం.ఎల్.సి) బీహార్ టీచర్ల ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ జగదీశ్ మిశ్రా, అఖిలభారత సెకండరీ టీచర్ల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బింధేశ్వర్ మిశ్రా (ఎం.ఎల్.సి) కూడా వున్నారు.

బీహారు రాష్ట్రంలోని ప్రయివేటు, సెకండరీ, కాలేజీ టీచర్లు సుమారు లక్షన్నర మంది యు.బి.సి. స్కేళ్ళు, కోరాలి సంఘం నిబంధనలు కేంద్ర రేట్లులో కరువు భత్యం, సర్వీసు భద్రతను కోరుతూ మార్చి 19 నుంచి సమ్మె చేస్తున్నారు.

ఈ సమ్మెకు మద్దతు తెలుపుతూ బీహార్ స్టూడెంట్స్ యూనియన్ ప్రకటనకు కట్టుబడి ఈ రోజున మొత్తం రెండువందల పైచిలుకు అరెస్టులకు గురి అయ్యారని తెలియజేసింది.

అరోగ్యకేంద్రానికి స్థలదానం

దారవు రెడ్డి సత్యనారాయణ మూర్తి వివరణ

అంగలకుదుటపాడు, ఏప్రిల్ 8: కొత్తపేట తాలూకా చిరతపూడి గ్రామంలో కల్ వస్. జి. ఎ. మెంటల్ హాస్పిటల్ అండ్ సొల్ట్ సెంటర్‌కు అనుబంధంగా కీర్తిశేషులైన శ్రీమతి దారవు రెడ్డి కేషాయమ్మ స్మారక భవన నిర్మాణాన్కి ఆమె భర్త శ్రీ సత్యనారాయణ మూర్తి, ఆయన కుమారులు ఉదారంగా ది సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చి సైకియాట్రి సెంటరు అభివృద్ధికి తోడ్పడ్డారు. ఈ భవనాన్కి శ్రీ సత్యనారాయణమూర్తి ఏప్రిల్ 6వ తేదీన శంకుస్థాపన చేశారు.

—:o:—

పరంగల్ జిల్లా రచయితల సభ

మే నెలలో ఏర్పాటు

పరంగల్, ఏప్రిల్ 8: పరంగల్ రచయితలు, రచయితలు నిన్న భద్రాచలం ఆంధ్ర (ఎస్. సాహిత్య అకాడెమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశమై, జిల్లా రచయితల సమాఖ్యను సే 24నుంచి 26వరకు జరపాలని నిశ్చయించారు.

ఈ సమావేశానికి ఏర్పాట్లు చేయడానికి అభ్యుదయభూమి ఏర్పాటు చేయడానికి 9మంది సభ్యులతోకూడిన ఒక ఉపసంఘాన్ని చేశారు. (స్వ. వి.)

ఏలూరులో ఇళ్లకు కొళాయిలు ఇచ్చేపని

దాదా తేలేవరకు నిలుపుదల

ఏలూరు, ఏప్రిలు 7: ఏలూరు పురపాలక సంఘంవారు తమకు మంజూరైన నీటి కొళాయిల సంపకం విషయంలో అనుసరించవలసిన విభానాన్ని గురించి తమ సమావేశంలో యిటీవల కానించిన తీర్మానం సక్రమమైనది కాదని, నీటికొళాయిల నిమిత్తం యిదివరలోనే పురపాలకసంఘానికి విరాళం యిచ్చిన కొందరు పౌరులు ఏలూరు జిల్లా మునసబు కోర్టులో దావా వేసిన మీదట, ఆ దావా విచారణ జరిగే వరకూ ఎండ్రకు కొళాయిలు యిచ్చేయాలన్నట్టు పని నిలుపుదల చేయవలసిందిగా జిల్లా మునసబుగారు పురపాలకసంఘ కార్యదర్శికీ, అంతర సిబ్బందికీ నిలుపుదల ఉత్తర్వులు జారీ చేశారు. (స్వ.వి)

పశ్చిమగోదావరి జిల్లాలో శిస్తు పూర్తిగా వసూలు

ఏలూరు, ఏప్రిల్ 7: పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ కిస్తీ తరుణంలో వసూలు చేయవలసినదిగా ప్రభుత్వం నిర్ణయించిన ఒకకోటి అరువదినాలుగులక్షల రూపాయలూ, మార్చి 31వ తేదీలోగా పూర్తిగా వసూలు చేయబడినవని, గోదావరి బారేజీ నిర్మాణమునకు అభివృద్ధి పన్ను చెల్లించేందుకు తమ సంసిద్ధత తెలియపరుస్తూ గోదావరి పశ్చిమడెల్టాలోని రైతులలో 66 శాతం భూమిగల రైతులు పన్నులుండి వారి అంగీకారపత్రములు చేరకపోవడమే వసూలు కాకపోవడానికి కారణమని కలెక్టర్ శ్రీ యస్. ఎం. పాటిల్ నడిచుట పేర్కొన్నారు.

హైదరాబాద్ ప్రభుత్వ సంస్థల సమాఖ్య "మధ్యతరగతి చేనేతకారులకు ప్రభుత్వ సంస్థలు" అనే అంశంపై ఏర్పాటుచేసిన సదస్సులో శ్రీ పాటిల్ ప్రసంగించారు. కార్మిక సంఘాల నాయకుల స్వప్రయోజనాల కారణంగా కొన్ని సమయాలలో కార్మికులకు శ్రేయోదాయకం కాని చర్యలు కూడా కార్మిక సంఘాలు తీసుకొంటున్నాయి. తమ రాజకీయ లక్ష్యాల సాధనకై రాజకీయ పక్షాలు కార్మికులను కీలుబొమ్మలుగా వినియోగించుకొంటున్నారు. దీని వలన కార్మికులలో క్రమశిక్షణ సన్నగిల్లుతున్నది. అవిధేయత పొడచూపుతున్నది. నిర్వాహక వర్గాన్ని నిందించటం పెరుగుతున్నది అని శ్రీ పాటిల్ అన్నారు.

నిర్వాహక వర్గానికి, కార్మికులకు మధ్య సత్సంబంధాల పెంపుదలకు ఆయా సంస్థలలోనే పటిష్టమైన కార్మిక సంఘం ఉండటం అవసరం. కార్మికులు, నిర్వాహక వర్గం ముఖాముఖి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించుకోవటం మంచిది. దీనివలన సమస్యలన్నీ సుహృద్భావ వాతావరణంలో పరిష్కారం కాగలవు అని శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

కార్మిక శాసనాలు ఒకే విధంగా ఉండవలసిన అవసరం ఎంతో ఉన్నదని శ్రీ పాటిల్ అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ సంస్థలు విస్తరించి ఉన్నందున కార్మిక శాసనాలరూపొందించి అమలు చేయవలసిన బాధ్యతను కేంద్రానికి అప్పగించాలని అయన సూచించారు.

పరంగల్ జిల్లా రచయితల సభ

మే నెలలో ఏర్పాటు

పరంగల్, ఏప్రిల్ 8: పరంగల్ రచయితలు, రచయితలు నిన్న భద్రాచలం ఆంధ్ర (ఎస్. సాహిత్య అకాడెమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశమై, జిల్లా రచయితల సమాఖ్యను సే 24నుంచి 26వరకు జరపాలని నిశ్చయించారు.

ఈ సమావేశానికి ఏర్పాట్లు చేయడానికి అభ్యుదయభూమి ఏర్పాటు చేయడానికి 9మంది సభ్యులతోకూడిన ఒక ఉపసంఘాన్ని చేశారు. (స్వ. వి.)

పిడుగుపడి 4 గురి మృతి

ప్రకాశం, ఏప్రిల్ 9: ఇక్కడికి 8 మైళ్ళతో ఉన్న పల్లిపురం గ్రామంలో బాలమదిగ ఫ్యక్టరీలో నిన్న అర్ధరాత్రి పిడుగుపడి ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు మరొకరు ఒంగోలులో మరణించారు. ఆస్పత్రిలో చేర్చిన మరో ఇద్దరి పరిస్థితి ప్రమాదంగా ఉంది. పిడుగు పడిన తక్షణం మరణించినవారి శరీరాలు గుర్తు పట్టడానికి వీలులేనంతగా మారి పోయినవి.

కటక్ మెడికల్ కాలేజీ మూసివేత

విద్యార్థులు-సిబ్బంది ఘర్షణల ఫలితం

కటక్, ఏప్రిల్ 8: స్థానిక మెడికల్ కాలేజీ విద్యార్థులకు, కాలేజీలోను అనుబంధులలోను పనిచేసే సిబ్బందికి మధ్య వచ్చిన వివాదంలో ఏర్పడిన ఉద్రిక్తత కారణంగా కాలేజీని దాని హాస్టల్లును అధికారులు మూసివేశారు. తిరిగి నోటీసు ఇచ్చేవరకు, హాస్టల్లు ఖాళీ చేయాలని కూడా విద్యార్థులను ఆదేశించారు.

మెడికల్ కాలేజీ ఆవరణలో కొట్టాటలు, దహనకాండ జరిపిన నేరాలకుగాను పోలీసులు నేడు ఎస్. సి. టి. కళాశాల విద్యార్థులు 16 మందిని, నార్లాన తరగతి సిబ్బందికి చెందిన ఏడుగురిని అరెస్టు చేశారు. వీరందరిని జెయిల్ మీద విడుదల చేశారు.

నిత్య అక్రమాలంగ్రాత ఒక సంఘటన అనంతరం ఈనెల 5—6 తేదీలలో విద్యార్థులకు—సిబ్బందికి మధ్య జరిగిన సంఘర్షణలలో, ఇద్దరు పోలీసులతోసహా 20 మంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరిని ఆసుపత్రిలో చేర్చారు.

సంఘర్షణలు జరిగిన ప్రాంతాలలో ముందు జాగ్రత్తకోసం పోలీసు కాపలా ఏర్పాటు చేశారు.

—:o:—

జనసంఘం "కచ్ సత్యాగ్రహం"

పాల్గొనడానికి మధ్యప్రదేశ్ మంత్రుల సంసిద్ధత

భోపాల్, ఏప్రిల్ 8: మధ్యప్రదేశ్ మంత్రి వర్గంలోని జనసంఘం మంత్రులు ఈ నెల చివరి వారంలో కచ్ సత్యాగ్రహంలో పాల్గొనడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. ఇందుకు నాకు అనుమతి లభిస్తే మంత్రి పదవులకు రాజీనామా కూడా చేయగలరని జనసంఘం ప్రతినిధి ఒకరు విలేకరులకు తెలియజేశారు.

మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్ దళ్‌లో మొత్తం 34 మంది మంత్రులు ఉన్నారు. అందులో తొమ్మిది మంది జనసంఘం వారు. అఖిల భారత జనసంఘం అధ్యక్షుల అనుమతి ప్రకారం ఈ మధ్యలో సమావేశమవడానికి పిలుపు సంసిద్ధతను వ్యక్తంచేస్తూ లేఖలు పంపారు. ఏప్రిల్ 23 నుంచి ప్రారంభమయ్యే కచ్ సత్యాగ్రహంలో రెండు వేల మంది మధ్యప్రదేశ్ జనసంఘం వలంటీర్లు కూడా పాల్గొనవచ్చునని తెలిపారు.

మే 15 వతేదీనసమ్మె

రాష్ట్ర మోటారు రవాణా ఉద్యోగుల సమాఖ్య తీర్మానం

నెల్లూరు, ఏప్రిల్ 8: ఆంధ్రప్రదేశ్ మోటారు రవాణా కార్మికుల సమాఖ్య బదన మహాసభ నెల్లూరులో నిన్న, మొన్న జరిగింది. వివిధ ప్రాంతాలనుంచి 150 మంది ప్రతినిధులు వచ్చారు.

సమాఖ్య కార్యకలాపాలను వివరిస్తూ కార్యదర్శి శ్రీ బోడ్యపట్టి సత్యనారాయణ నివేదికను సమర్పించారు. రవాణా రంగ కార్మిక సంఘాలను సమీకరించాలని అతివాద కమ్యూనిస్టు నాయకులు చేస్తున్న ప్రయత్నాలను ఆయన ఖండించారు.

ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ కె.ఎల్. నరసింహం, టి. బి. విఠల్‌రావుల వ్యక్తిగత యీ సమావేశం సంతాపం తెలుపుతూ తీర్మానం చేసింది.

రోడ్డు రవాణా సంస్థల, లారీ యజమానుల ఇంజనీరింగ్ వర్క్‌షాపులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ వేత నాల దర్యాప్తు సంఘం చేసిన సిఫార్సులను వెంటనే ప్రకటించాలనీ, రవాణా సంస్థలకు సంబంధించిన కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులను అమలు చేయాలనీ కోరుతూ యీ సమావేశం ఒక తీర్మానం చేసింది. ఈ కోర్కెలు సాధనకు బంగోలాన జరపాలనీ, మొదట జిల్లా స్థాయిలో సభలు జరపాలనీ, ఒక వారంరోజు బస్సుపాటు వ్యర్థాలను ధరించాలనీ, వీటివల్ల ఫలితం లేకపోతే మే 15 వ తేదీన ఒక రోజు నిరసన సమ్మెను జరపాలనీ కూడా యీ సమావేశం తీర్మానించింది.

సంగిలిన 8 జిల్లాలలో బస్సులను, సరుకు రవాణాను జాతీయం చేయాలని కూడా కోరారు.

పదేళ్ళ సంవత్సరానికి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ అధ్యక్షునిగా, శ్రీ ఎస్. వి. ఎస్. కుమార్ ప్రధాన కార్యదర్శిగాను, శ్రీయుతులు సి. చంద్రశేఖరరెడ్డి, ఎం. వెంకటస్వామి జి. కృష్ణమూర్తి ఉపాధ్యక్షులుగాను, శ్రీ పి. రామకోటయ్య, శ్రీ వి. వి. రాజు కార్యదర్శులుగాను, శ్రీ టి. అప్పారావు కోశాధికారిగాను, మరో 11 మంది సభ్యులుగాను ఎన్నికయ్యారు. (స్వ. వి.)

ప్రభుత్వసంస్థల్లోని కార్మికులపై రాజకీయ విభేదాల ప్రభావం

హిందుస్థాన్ యంత్రపరికరాల అధిపతి విమర్శ

హైదరాబాదు, ఏప్రిల్ 8: కార్మికసంఘాలలో అధిక భాగం దేశంలోని ప్రధాన రాజకీయ పక్షాలకు అనుబంధంగానే ఉంటున్నందున కేంద్ర ప్రభుత్వ అదీనంలో గల కర్మాగారాలలోపారిశ్రామిక సంబంధాలపై రాజకీయ విభేదాల ప్రభావం విశేషంగా ప్రసరిస్తున్నదని హిందూస్థాన్ యంత్ర పరికరాల సీనియర్ జనరల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎం. పాటిల్ నడిచుట పేర్కొన్నారు.

హైదరాబాద్ ప్రభుత్వ సంస్థల సమాఖ్య "మధ్యతరగతి చేనేతకారులకు ప్రభుత్వ సంస్థలు" అనే అంశంపై ఏర్పాటుచేసిన సదస్సులో శ్రీ పాటిల్ ప్రసంగించారు. కార్మిక సంఘాల నాయకుల స్వప్రయోజనాల కారణంగా కొన్ని సమయాలలో కార్మికులకు శ్రేయోదాయకం కాని చర్యలు కూడా కార్మిక సంఘాలు తీసుకొంటున్నాయి. తమ రాజకీయ లక్ష్యాల సాధనకై రాజకీయ పక్షాలు కార్మికులను కీలుబొమ్మలుగా వినియోగించుకొంటున్నారు. దీని వలన కార్మికులలో క్రమశిక్షణ సన్నగిల్లుతున్నది. అవిధేయత పొడచూపుతున్నది. నిర్వాహక వర్గాన్ని నిందించటం పెరుగుతున్నది అని శ్రీ పాటిల్ అన్నారు.

నిర్వాహక వర్గానికి, కార్మికులకు మధ్య సత్సంబంధాల పెంపుదలకు ఆయా సంస్థలలోనే పటిష్టమైన కార్మిక సంఘం ఉండటం అవసరం. కార్మికులు, నిర్వాహక వర్గం ముఖాముఖి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించుకోవటం మంచిది. దీనివలన సమస్యలన్నీ సుహృద్భావ వాతావరణంలో పరిష్కారం కాగలవు అని శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

కార్మిక శాసనాలు ఒకే విధంగా ఉండవలసిన అవసరం ఎంతో ఉన్నదని శ్రీ పాటిల్ అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ సంస్థలు విస్తరించి ఉన్నందున కార్మిక శాసనాలరూపొందించి అమలు చేయవలసిన బాధ్యతను కేంద్రానికి అప్పగించాలని అయన సూచించారు.

రాష్ట్రపతి ఫ్రాంసు పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్, జూన్ 4 నుంచి 7 వ తేదీ వరకు అధ్యక్షుడు జనరల్ డిగాల్ ఆహ్వానం మీద ఫ్రాంసులో పర్యటించగలరని నేడు అధికారికంగా ప్రకటించారు.

భారతలోని అఫ్గన్ రాయబారి శ్రీ అతుల్ల్ సబేర్—బియా నిన్నను న్యూఢిల్లీలో ప్రధాన శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్న, ఆఫ్ఘనిస్థాన్‌కు సంబర్నించవలసి అల్యాన సత్రాన్ని అందజేశారు. ప్రధాని ఈ ఆహ్వానాన్ని అంగీకరించారు.

ఛత్రాచలంలో వైభవంగా సీతారామ కళ్యాణోత్సవం

రెండు లక్షల మంది భక్తుల హాజరు

హైదరాబాదు, ఏప్రిల్ 8: భద్రాచలంలో శ్రీ సీతా రామచంద్రమూర్తి వారి కళ్యాణ మహోత్సవం శ్రీరామ నవమి నాడు మధ్యాహ్నం వైభవంగా జరిగింది. రెండు లక్షల మంది భక్తులు ఈ ఉత్సవాన్ని అనంద డోలికలలో లీలించారు.

మంత్రులు శ్రీయుతులు బుద్ధరాజు కుంగరాజు, పి. తిమ్మారెడ్డి, టి. వి. నరసింగరావు, తోట రామస్వామి, వి. సత్యనారాయణ, ఎన్. చెంచురామానాయుడు, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ కొండపల్లి హనుమేశ్వరావు, కలెక్టర్ పోలీసు సూపరింటెండెంటు ముదలైన వారు ఈ ఉత్సవానికి హాజరైనారు.

కళ్యాణానికి ముందు సుంగళ వాద్యాలతో భక్తులతో శ్రీ సీతా రామచంద్ర, లక్ష్మణ కళ్యాణ మూర్తులను వైభవంగా పూరేగింపుతో కళ్యాణ మండపానికి తెచ్చారు. బాణా సంచా కాల్చారు. కాలిడకను, లక్షలతోనూ, రైళ్లతోను, బస్సులలోను యాత్రీకులు దూర దూరాల నుంచి ఈ కళ్యాణ మహోత్సవాన్ని చూడ వచ్చారు. భక్తులకు కళ్యాణ తలంబ్రాలు పంచి పెట్టడంతో కళ్యాణోత్సవం ముగిసింది.

శ్రీ బమ్మలపాటి మాధవరావు శర్మ, శ్రీ చెరుకుపల్లి జమదగ్ని శర్మ కళ్యాణోత్సవ వివరాలను సదస్యులకు తెలియ జెప్పారు.

(ప్రదాలంగం)

ప్రధాని జట్టు విజయం

లండన్, ఏప్రిల్ 9: కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలో ప్రధానమంత్రి జట్టు 9 పరుగుల తేడాతో ప్రెసిడెంట్ జట్టును ఓడించింది.

ప్రెసిడెంట్ జట్టు నిర్ణీత సమయానికి 312 పరుగులు చేయవలసి ఉండగా నిర్ణీత 4 వికెట్లకు 173 పరుగులు చేసి ఆట ముగిసే సమయానికి 302 పరుగులకు అంతా అవుటయ్యారు.

బస్సు రేట్లు పెంపుదల

(1 వ పేజీ తరువాయి)

రేటు పెంపులు చేయబడును. కిలో మీటర్లు గల బస్సులో ఎయిరు కండిషన్డు బస్సులు) ప్రతి 1.61 కిలో మీటరుకు అదనంగా ఒక పైసా సర్చార్జీ వసూలు చేయబడును.

అదనపు సౌకర్యాలు కలిగిన బడిన ఎక్స్ ప్రెస్ బస్సులలో సాధారణ ఛార్జీకి అదనంగా రెండు రెట్లు వసూలు చేయవచ్చును. ఎక్స్ ప్రెస్ బస్సులంటే 120 కిలో మీటర్లకు తగ్గని ప్రయాణం చేసేదిగాను, 40 కిలో మీటర్లమధ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవడంగాని దింపడంగాని లేనివాటిని ఎక్స్ ప్రెస్ బస్సులుగా పరిగణింపబడును.

అన్నింటికన్నా కనిష్ట రేటు కలిగించే అంత అరిష్టం మరేదీ లేదు. అంటే ప్రతిప్రయాణికుడు దూరంతో సంబంధం లేకుండా 40 పైసలు యివ్వకోవాలి. ఇదివరలో ఇది 25 పైసలు ఉండేది, దానినికూడా మూడు సంవత్సరాల క్రితం 30 పైసలు చేశారు. ఇప్పుడు నలువది పైసలు చేశారు. అంటే మూడవ వంతు లేక 33 శాతం పెంచివేశారు. మిగతావానికి చూస్తే సూటికి 20 శాతం పెంచారు.

అంతేకాదు స్టేజీలు అనేది ఆర్. టి. సి. వారి ట్రాన్స్‌పోర్టు శాఖవారి దయ ధర్మాల మీద ఉంది. ఉదాహరణ 1963లో 21మైళ్ల దూరం గల సత్తెనపల్లి—గుంటూరుకు ఒక రూపాయి వసూలు చేసేవారు. అదే 21 మైళ్ళు గల గుంటూరు — అమరావతికి 1.10 వసూలు చేశారు. 20 మైళ్ళు గల గుంటూరు—విజయవాడకు రూపాయి వసూలు చేసేవారు. ఈ మధ్య రెండు సంవత్సరాల క్రింద స్టేజీలు మార్పు చేయబడినవని అంటూ గుంటూరు—సత్తెనపల్లికి రూ 1—10 చేశారు. గుంటూరు—అమరావతికి 1.20 చేశారు. ఇప్పుడు సత్తెనపల్లి గుంటూరుకు (21 మైలురాయి గుంటూరుకు (31) విజయవాడ గుంటూరుకు (20) మైలురాయికి రు 1.25 పైసలు చేశారు. దీన్ని గురించి చెప్పుకుంటే వినేవాడుడు లేడు. రెండు సంవత్సరాల నుండి ఆర్. టి. సి. వారికి చెప్పుకున్నాం.

పై శాసనసభ్య ప్రభుత్వానికి ఒక రోజే రూపాయలు పన్నవని అంటారు. ఈ కారణంగా పెంచిన రేట్ల వల్ల ప్రయాణికులపై నెలకు రెండు కోట్లకు తగ్గకుండా సంవత్సరానికి 25 కోట్లకుపైగా భారం పడుతుంది. ఒక గ్రామానికి మరొక గ్రామానికి పోయేవారు, బస్సీలకు మార్కెటుకు వచ్చేవారు, కూలీలు, ఉద్యోగులు, కొద్ది దూరపు ప్రయాణీకులు దాదాపు సూటు పంతులవరకూ ఉంటారు. వారి అందరికి సూటికి 33 శాతం పెరిగింది. స్టేజీల ప్రకారం అయితే పదులుగా పెరిగింది. ఎక్స్‌ప్రెస్ బస్సు ఈనాడు ఆంధ్రప్రదేశ్ రోడ్డుకార్పొరేషను కాస్త నడుపుతున్నదని అందరు అనుకుంటున్నారు. దాని రేటు రెట్టింపు అయిపోతుంది. ఈ భరలు ఆర్. టి. సి. కి మాత్రమే కాదు. ప్రయివేటు యజమానులకు కూడా వర్తించే. అందరికి సమానమేగా మన రాజ్యాంగం. బస్సులవారు ప్రభుత్వానికి చెల్లించేది ఒక కోటి అయితే, వారికివచ్చేది 25 కోట్లు. ఎంత లాభ పాటిగా ఉంటో ఆలోచించండి.

అటు రైతు ఛార్జీలు పెంచారు. ఇటు బస్సు ఛార్జీలు పెంచారు. అటు పోస్టుఛార్జీలు పెంచారు. సాంఘిక జీవితంలో పరస్పరంకలుసుకునే అవకాశం తగ్గించి వేస్తున్నారు.

సామాన్య మానవుడి స్థితి మరింతదుర్భరం అవుతున్నది. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం సంతులుగారు తమ గయోపాఖ్యానం నాటకంలో గయుడుచేత చెప్పించిన పద్యం జ్ఞాపకం వస్తున్నది. పదియు నాలుగు భువనములే వెదకి చూడ, ఏను తలదాచుకొను నెలవులేదు.

ఈ భారం నుండి బయట పడుటకు తమ ఆందోళన పని ఈ భారాన్ని తగ్గించుకోవాలి.

(సత్తెనపల్లి) వావిలాల గోపాలకృష్ణయ్య.

జాతీయ పతాకపు రక్షణ చట్టం

దగ్ధం చేయడాన్ని, అగౌరవపరచే చర్యలను నిషేధిస్తూ, శిక్షార్హం చేస్తూ కొత్త బిల్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: జాతీయ పతాకాన్ని దగ్ధం చేయడం, లేదా ఏ విధంగా నైనా అగౌరవపరచడాన్ని నిషేధిస్తూ, ఈ చర్యలను శిక్షార్హం చేసే ఒక బిల్లును కేంద్రప్రభుత్వం త్వరలోనే ప్రతిపాదించనున్నది.

కేంద్ర మంత్రి వర్గంలోని రక్షణ వ్యవహారాల ఉప సంఘం నిన్న సాయంకాలం సమావేశమై ఇందుకు సంబంధించిన ఒక నిర్ణయాన్ని చేసింది.

జాతీయ పతాకాన్ని దగ్ధం చేసిన సంఘటనలు స

ఆంధ్ర సచిత్ర
వారపత్రిక చదవండి

హింద్
ఆల్‌వేవ్ పోర్టబుల్
7 ట్రాన్‌సిస్టర్



Model No. T. R. 67 P.
* అందంగా వుంటూ
* నేర్పుగా
* శ్రమనివ్వక
* పొదుపుతో పనిచేస్తుంది
ధర రు. 230
(ఎక్సైజు పన్నుతో కలిపి)
వివరములకు
డిస్ట్రిబ్యూటర్లను సంప్రదించండి:
ఇండో-ఫ్రెంచి ట్రేడింగ్ కం.,
అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా.
శ్రీ వెంకటేశ్వర టిష్ఫండ్ కం.,
టెక్కిమెట్టపాలెం, రాజోలు తా॥
తూర్పు గోదావరి జిల్లా.
తోహిహర్ ట్రేడింగ్ కం..
అర్బాటంపేట్, కాకినాడ తా॥ తూ॥ గో॥ జి.
వెంకటేశ్వర సేల్సు ఎంపోరియం,
మెయిన్ రోడ్, పాలకొల్లు, పశ్చిమ గో॥ జిల్లా.
రేడియో హోమ్,
మెయిన్ రోడ్, విశాఖపట్నం.
రేడియో లేబొరేటరీస్,
పార్కురోడ్, విజయవాడ-1.
మూర్తి రేడియో హౌస్,
మూర్తి బిల్డింగ్స్, భద్రాచలం.
విజయ రేడియో ఎలెక్ట్రానిక్స్,
భీమవరం, పశ్చిమ గో॥ జిల్లా.
ది రాయల్ ఎలెక్ట్రికల్ &
రేడియో స్టోర్సు,
మెయిన్ రోడ్, అనకాపల్లి.
ఆంధ్ర రేడియో & ఎలెక్ట్రిక్ కం.,
హైరోడ్, చిత్తూరు.
గ్రామఫోన్ ఎంపోరియం,
మెయిన్ రోడ్, విజయనగరం-2.
తయారుచేయువారు:
ది హింద్ రేడియో
ప్రైవేట్ లిమిటెడ్
కలకత్తా-12.

భాషా వివాదాలు దేశం విచ్ఛిత్తి

రాజమండ్రి సభలో ఉపరాష్ట్రపతి హెచ్చరిక

స్వకీయ సంవాదకుడు

రాజమండ్రి, ఏప్రిల్ 8: భాషావివాదాలు, భాషాసమస్యపై ఆందోళనలు, రాష్ట్రాల సరిహద్దు వివాదాలు మొదలైనవాటివల్ల దేశం విచ్ఛిన్నం కావిస్తున్నదనీ, ఈ వివాదాలను, ఆందోళనలను అరమించి దేశాభివృద్ధికి కృషిచేయవలసిందిగా దేశప్రజలను ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి హెచ్చరించారు.

శ్రీ గిరి నేడిక్కడ రోటరీ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని మూకస్వామ్యం చేయవద్దని విజ్ఞప్తిచేశారు.

ఈ సమావేశానికి క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. చలపతిరావు అధ్యక్షత వహిస్తూ, దేశానికి శ్రీ గిరి చేసిన సేవలను ప్రస్తుతించారు.

క్లబ్‌లో నేడు నలుగురు కొత్త సభ్యులు చేరారు.

శ్రీ గిరి మాట్లాడుతూ, ప్రపంచంలోని అన్ని దేశాల సైన్యాలను కంట్రోలులో పెట్టుకునే సమర్థత ప్రభుత్వం ఏర్పడాలని తాను చిరకాలంగా వాంఛిస్తున్నమన్నారు. ఇందువల్ల దేశాలు ఏ కారణం చేతనైనా తగవులాడకూడదు అన్నారు. ఆయా దేశాలలో శాంతి భద్రతలను ఆ దేశ ప్రభుత్వాలు సంరక్షించుకోవలసి ఉంటుందన్నారు.

పేదల ఆర్థిక స్థితిని మెరుగు చేయాలని, ఉత్పత్తి అయిన వస్తువులను, సదార్థాలను సమానంగా పంపిణీ చేయాలనీ మహాత్మాగాంధి కోరారనీ, కోట్లాది ప్రజల బాధలను తీర్చడానికి యీ సూత్రాన్ని అంతర్జాతీయంగా పరిస్థితి చేయాలని శ్రీ గిరి అన్నారు.

క్లబ్ కృషిని శ్లాఘిస్తూ, క్లబ్‌లో పురుషులతో పాటు మహిళలను కూడా చేర్చుకోవాలని సూచించారు.

సేవరుసుల్లు సందర్శన

శ్రీ గిరి నేటి మధ్యాహ్నం ఇక్కడి ఆంధ్ర పేపర్ మిల్లును చూశారు. కంపెనీ కార్యదర్శి శ్రీ ఆర్. వి. మహేశ్వరి ప్రభృతులు ఉపరాష్ట్రపతికి స్వాగతం ఇచ్చారు.

కార్యదర్శి మిల్లు అభివృద్ధిని వివరిస్తూ, నాలుగేళ్ల క్రితం మిల్లు సది టన్నుల కాగితాన్ని ఉత్పత్తి చేస్తూ ఉండేదనీ, అప్పుడు 70 టన్నుల ఉత్పత్తికి నిస్తరణ కార్యక్రమాలను తలపెట్టారనీ, ఆ సమయంలో మిల్లు తమ అదుపులోనికి వచ్చిందనీ, యిప్పుడు రోజుకు వంద టన్నుల కాగితాన్ని ఉత్పత్తి చేస్తున్నదనీ, దీనికు ఇంతవరకు 13కోట్లు పెట్టుబడిపెట్టారనీ చెప్పారు. ఎక్సైజు సుంకం రూపంలో రు. 100 లక్షలు, అమ్మకం పన్ను రూపంలో రు.30లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు యిచ్చామన్నారు. ఇప్పుడు మిల్లులో రెండు వేల మంది పనిచేస్తున్నారనీ, కాంట్రాక్టర్ల ద్వారా దీనికి రెండింతల మంది పని చేస్తూన్నారనీ, అందువల్ల నిధుల కొరతవర్డడి, కార్మిక గృహ నిర్మాణాన్ని చేపట్ట లేక పోతున్నామనీ తెలిపారు.

శ్రీ గిరి మాట్లాడుతూ, కోయంబత్తూరు శ్రీ జి. డి. నాయుడు నిర్మించిన చౌక గృహాలను నిర్మించాలని సూచించారు.

సాయంకాలం శ్రీ గిరి బి.ఎల్.టి.డి. కంపెనీకి వెళ్లారు.

అనంతరం తమ సతిమణి శ్రీమతి వరాహ్వతిబాయితో కలసి శ్రీ గిరి దామెర్ల రామారావు వర్ధంతి సభలో పాల్గొన్నారు. ఈ సభకు శ్రీ గిరి అధ్యక్షత వహించారు.

రామారావు కళాభోధనాసంస్థ కార్యదర్శి డాక్టర్ రామారావు నివేదికను సమర్పిస్తూ, ఈ సంస్థ 43 ఏళ్లుగా ఉన్నదనీ, యిప్పటికి యీ సంస్థలో ఐదుగురు బాలికలు సహా 44గురు విద్యార్థులు వున్నారనీ చెప్పారు.

సంస్థ అధ్యక్షుడు శ్రీ అవసరాల రామారావు స్వాగతం చెప్పారు.

శ్రీ దామెర్ల వెంకట్రావు స్మారకీయ రామారావు కళా వైదగ్ధ్యాన్ని గురించి వివరించారు.

శ్రీ గిరి మాట్లాడుతూ, శ్రీ రామారావు గొప్ప చిత్రకారులనీ, ఆయన 27 వ ఏటనే దేశవ్యాప్తంగా ఖ్యాతిని ఆర్జించారనీ, ఆయన స్మారక చిహ్నం గా ఉన్న యీ సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం చేయగలవనే భావిస్తున్నామనీ అన్నారు.

శ్రీ మతిసరస్వతీబాయి గిరి రామారావు ఆర్ట్ గాలరీకి ప్రారంభోత్సవం జరిపారు. విద్యార్థులలో జరిగిన చిత్ర రచన పోటీలో నెగ్గినవారికి రామారావు పతకాలు శ్రీ మతి సత్యవాణి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ గిరి నేడిక్కడగల జువళి మిల్లును సందర్శించి, అక్కడ జరిగిన సభలో కార్మికులకు చవుక గృహాలను నిర్మించాలని సూచించారు.

కార్మికుల వసతి సమస్య పరిష్కారానికి, పెద్దవిత్తున చౌకగా, మంచి గృహాలను నిర్మించే పథకాన్ని ఒకదానిని రూపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, యీ సమస్యకు సంబంధించిన యితరులు సమావేశం జరిపాలని ఆయన సూచించారు. పేదలకు యిళ్ల స్థలాలను ప్రభుత్వం ఉచితంగా యివ్వాలనీ, ఫ్యాక్టరీ యజమానులు, ప్రజాసంస్థలు నిర్మాణాలను తలపెట్టాలనీ ఆయన చెప్పారు.

మీరు
దానిని
వింత పానీయం
అని పిలుస్తారు
నవీన. తరణ

నిఫస్
నిధుల పానీయము బాటిల్
ఒక నిఫస్ బాటిల్‌ను అప్పుడే ఒక గ్లాసు లస్సీ లో పోసుకుని చూడండి. విమర్శకులే ఏమని తీర్పు నిచ్చారో తెలుసుకుంటారు.
• లస్సీ • ప్లేన్ ఆరెంజ్ • కార్బొనేటెడ్ • మ్యాంగో • కోలా • కమలా • రోజ్ • నిఫస్ • జీరా • లెమన్
తయారు చేయువారు
నిఫస్ ప్రొడక్ట్స్, కాళీ, (గుజరాత్) ఇండియా
ఏజెంట్లు: రాజ్‌కోట్ ట్రేడింగ్ కం
4, బండర్ వీధి, విజయవాడ-1.

అజాత నాగాలతో చర్చలకు ప్రభుత్వం పరతు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: భారత్ సమస్యలో అంతర్భాగంగా, నాగభూమి సమస్యకు ఆమోదయోగ్యమైన పరిష్కారంలో అజ్ఞాత నాగాల నాయకులు ముందుకు రాకపోతే ప్రభుత్వానికి, నాగా నాయకులకు మధ్య మరొకసారి సంభాషణలు జరిగే అవకాశాలు లేవని అధికార వర్గాలవారు చెప్పారు.

ఇంతవరకు ఆరుసార్లు సంభాషణలు జరిగాయి. ఇన్నిసార్లు అజ్ఞాతనాగాలు పైనేరకు సమస్య పరిష్కారానికి ఎలాంటి వాగ్దానం చేయలేదు. భారత్ సమస్యలో అంతర్భాగంగా వుండడం అన్న ప్రాతిపదికపై మినహా యింకే ప్రాతిపదికపైనా పరిష్కారం సాధ్యం కాదని భారత ప్రభుత్వం నిస్సందేహంగా చెప్పివున్నది.

ఇదిలావుండగా, అజ్ఞాత నాగాలలో అల్లరి సృష్టించకపోతే నాగభూమిలో సైనిక చర్యల నిలుపుదల ఒప్పందాన్ని తిరిగి పొడిగించడానికి భారతప్రభుత్వం అంగీకరించగలదని భావించబడు తున్నది.

—:o:—

ఖైదీలకు కుటుంబ నియంత్రణ

హర్యానా ప్రభుత్వ నిర్ణయం

చండీఘర్, ఏప్రిల్ 8: సంతాన నిరోధానికిగాను, న్యాసెక్టమీ ఆపరేషనులు చేయించుకొనే ఖైదీలకు, వారి శిక్షాకాలంలో 30రోజుల రిమిషన్‌ఇవ్వాలని హర్యానా ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రోత్సహించడానికిగాను ఈ నిర్ణయంచేసినట్లు నేడు ఒక అధికార ప్రకటనలో వెలువడింది.

వియత్నాంపై ఢిల్లీలో చర్చలు జరగడం సముచితం

అభిజ్ఞవర్గాల భావన: నాంఫేన్‌లో ఏర్పాటుచేయడానికి సిహనౌక్ సంసిద్ధత

నాంఫేన్, ఏప్రిల్ 9: అమెరికాతో ప్రాథమిక సంభాషణలు జరిపేందుకు ఉత్తర వియత్నామ్ తమ రాజధాని నాంఫేన్‌కు ఎన్నిక చేసుకున్నదని, ఇక్కడ సంభాషణలు జరిగితే ఉభయ ఎత్తాల వారిని అభ్యోనించగలమని కంబోడియా అధినేత నరోడమ్ సిహనౌక్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ప్రెస్ సిహనౌక్ పత్రికలవారితో మాట్లాడుతూ, అమెరికన్లతో మాట్లాడటానికి అంగీకరించడంద్వారా వియత్నామ్ సమస్యపై మాటా డేందుకుసిద్ధపడినట్లు భావించవాదని, ఉత్తరవియత్నామ్‌పై బాంబింగునుపాక్షికంగానే విరమించినందున పూర్తి విరమణ నిశ్చయంపై మాత్రమే తాము మాట్లాడ దలచామని హనోయి నుంచి తనకు సమాచారం చేరినదని తెలిపారు.

బాంబింగును పూర్తిగా విరమించాలని హనోయి కోరగలదని, అమెరికన్లు సూటిగా సమాధానం చెప్పి తదనుగుణంగా వ్యవహరించకపోతే ఇకమీదట చర్చలనేవే వుండవని సిహనౌక్ పేర్కొన్నారు.

అధ్యక్షుడు జాన్సన్ కొత్తవిధానం వాస్తవికత, విజ్ఞతకు దారితీసేదిగా కనబడుతోందని, కాని ఆయన ఈ విధానంలోనే ముందుకు పోవాలని తాను భావిస్తున్నానని అన్నారు. ఉత్తర వియత్నామ్‌పై బాంబింగును పూర్తిగా విరమించి, దక్షిణ వియత్నామ్ ప్రజల ఏకైక ప్రతినిధిగా జాతీయ విముక్తి సంఘటనను మాత్రమే గుర్తించాలని కంబోడియా ప్రభుత్వం గట్టిగా అభిప్రాయపడుతున్నదని చెప్పారు.

ప్రాథమికసంభాషణలకు నాంఫేన్ తగిన స్థలమని తమ ప్రభుత్వం భావిస్తున్నట్లు ఉత్తర వియత్నామ్ విదేశాంగ మంత్రి గుయెన్ డుయిట్రిన్ నిన్న ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో ప్రకటించారు.

ఢిల్లీలో చర్చలుజరిపితే ఆహ్వానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: ఢిల్లీలోగాని లేదా లండన్‌లోగాని ప్రాథమిక సంభాషణలు జరిపేందుకు హనోయి సుముఖంగా వున్నట్లు అధికార వర్గమానం లభించలేదు. కాని సంభాషణలు ఢిల్లీలో జరిగితే బాగుంటుందని ఇక్కడి వారు అభిప్రాయపడుతున్నారు.

ఇదిలావుండగా భారత ప్రభుత్వం వివిధ పక్షాలవారితో దవుత్య రంగంలోను, ప్రభుత్వాధినేతలతోను సంప్రతింపులుకొనసాగిస్తూనే వున్నది.

సోవియెట్ రాయబారి నిన్న విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్‌ను కలుసుకున్నారు.

చర్చల సమస్యపై జరిపే సంభాషణలు కూడా సులభంగా వుండబోవని ఉభయ పక్షాల వారు గట్టి వైఖరితోనే వుంటారని, తమ దేశంపై బాంబింగు పూర్తిగాను, బేషరతుగాను విరమించకపోతే అసలు చర్చలకు హనోయి అంగీకరించబోని అభిజ్ఞ వర్గాల వారు భావిస్తున్నారు,

జాన్సన్ శాంతి ప్రతిపాదనకు ఉత్తర వియత్నామ్ వెంటనే ఇచ్చిన సమాధానం స్వంత నిర్ణయంపైనే ఆధారపడింతప్ప, ఏ దేశంతోను సంప్రతింపడంద్వారా కాదని ఇది ఆరోగ్యకరమైన పరిణామమని ఇక్కడివారు భావిస్తున్నారు.

పోప్‌పాల్‌తో సరసింహన్ చర్చలు

వాటికన్ సిటీ: వియత్నామ్ శాంతి సంభాషణలకు గల అవకాశాలను గురించి సమితి ఉపకార్యదర్శి శ్రీ సి. వి. నరసింహన్ నిన్న ఇక్కడ పోప్ పాల్‌తో చర్చలు జరిపారు. సంభాషణలు ప్రోత్సహించవలసిందిగా పోప్ పాల్ చెప్పినట్లు తెలుస్తున్నది.

జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్: వియత్నాంలో శాంతి సాధనకు అమెరికా, దాని మిత్ర రాజ్యాలు చొరవ తీసుకున్నవని, కాని యుద్ధం ఆగిపోయినట్లు భావించరాదని అధ్యక్షుడు జాన్సన్ హెచ్చరించారు.

అగ్నేయాసియాలో వున్న అమెరికా సైనిక దళాలకు శ్రీ జాన్సన్ సందేశమిస్తూ పై విధంగా పేర్కొన్నారు.

సైగాన్ ప్రభుత్వం హెచ్చరిక

సైగాన్, ఏప్రిల్ 9: దక్షిణ వియత్నాం భవిష్యత్తుపై ఎట్టి నిర్ణయం తీసుకున్నా ఎన్నికైన ప్రభుత్వంయొక్క, నేషనల్‌అసెంబ్లీయొక్క ఆమోదం పొందకపోతే ఆ నిర్ణయం చెల్లదని, వియత్నామ్ ప్రజలకు ద్రోహం చేయడమే అవుతుందని నేషనల్ అసెంబ్లీ నిన్న ఒక తీర్మానంతో హెచ్చరించింది.

—:o:—

సభలు — సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ కార్యకర్తల అత్యవసర సమావేశము ఈ నెల 18వ తేదీ ఉదయం గం. 10 లకు గుంటూరు జిల్లా బాపట్లలో జరుగుతుంది. ఈ సమావేశములో సర్దార్ గౌతులచ్చన్న కూడా పాల్గొంటారని ప్రధాన కార్యదర్శి శ్రీ వీరాచారి తెలుపుతున్నారు.

యు. పి. లో మధ్యంతర ఎన్నికలకు విముఖత

కాంగ్రెస్, ప్రతిపక్షనాయకుల ప్రకటన

లక్నో, ఏప్రిల్ 9:

ఉత్తరప్రదేశ్ లో మధ్యంతర ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు, ప్రతిపక్షాల నాయకులు కూడా తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

"ప్రజల వోట్లు అనే గంగానదిలో పవిత్ర స్నానం చేయడంవల్ల" రాజకీయ పార్టీలకు చాలా మేలు జరుగుతుందని గవర్నరు శ్రీ గోపాలరెడ్డి చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ వీరీ విముఖత్వాన్ని తెలియ జేశారు.

సంయుక్త విధాయక్‌దల్ కొత్త నాయకుడు శ్రీ హరిష్ చంద్రసింగ్ నేడిచ్చట విలేకరులతో మాట్లాడుతూ తన పార్టీని సంప్రతించకుండా రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరపడానికి గవర్నరు నిర్ణయించడం ప్రజాస్వామ్య విరుద్ధం కాగలదన్నారు. విధాయక్‌దల్ నాయకుడుగా తనకు అవకాశమిస్తే మన్నిర మైన మంత్రి వర్గాన్ని నెలకొల్ప గలనని, ఈ నెలాఖరులోగా అది జరగ గలదనే విశ్వాసంతనకు కలదని కూడా శ్రీ సింగ్ అన్నారు. గవర్నరు తమకు న్యాయం చేయనప్పుడు రాష్ట్ర పతికి అప్పీలుచేయగలమన్నారు. సంయుక్త విధాయక్‌దల్‌కు శాసన సభలో మెజారిటీ కలదని, దానిని వోడించడం జరగలేదు కనుక మధ్యంతర ఎన్నికలు జరిపించడానికి సహేతుకమైన కారణం కనిపించదన్నారు.

కాంగ్రెస్ శాసన సభపక్షం ప్రధాన సచేతక్ శ్రీ జనార్దన్ మాట్లాడుతూ మధ్యంతర ఎన్నికలకు గవర్నరు నిర్ణయించడం, కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగ రీత్యా ఉన్న హక్కుపై కాదని, పెద్ద అన్యాయం చేయడం కాగలదన్నారు. ఒకవేళ మధ్యంతర ఎన్నికలు తప్పనిసరి అయితే, దానిలో పాల్గొనడం మినహా తమకు మరొక మార్గం ఉండదన్నారు.

(యు. ఎన్. ఐ.)

పంజాబులో శిస్తుల పెంపుదల విరమణ

సినిమాల జాతీయకరణను ఉద్దేశిస్తున్నట్టు ముఖ్యమంత్రి వివరణ

చండీఘర్, ఏప్రిల్ 8: పంజాబులో భిన్నులపై నూటికి ఏభైశాతం సర్-చార్జి విధింపు, నీటి తీరువలేట్లు ఏభైశాతం పెంపుదలకు చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం తన సంహరించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్ నేడు ప్రకటించారు.

గత మార్చి బడ్జెట్టును ప్రతిపాదిస్తూ ఆర్థికమంత్రి శ్రీ జగజిత్‌సింగ్ ఈ పన్నుల ప్రతిపాదనలు చేశారు. దీనివల్ల పాలకు 180 వేల రూపాయల ఆదాయం రాగలదని అంచనా వేశారు.

సినిమాలు జాతీయకరణ

రాష్ట్రప్రభుత్వం రాబడిని పెంచడానికి గాను సినిమాలను జాతీయం చేయడంతో పాటుకూడా ముఖ్యమంత్రి శ్రీ గిల్ నేడిచ్చట విలేకరులకు చెప్పారు.

ఇదే కారణం మోటారు రవాణా సర్వీసులను ఎందుకు జాతీయం చేయరాదన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఇంతవరకు జాతీయంచేసిన బస్సు సర్వీసులు రాష్ట్రంలోని సర్వీసులలో సగం అప్పటికే నష్టంమీద నడుస్తున్నవన్నారు. ఇంతనష్టం ఎందుకు వస్తున్నదో సరిశీలింపబేలుచుడానికి ఉద్దేశించామన్నారు. బస్సు సర్వీసుల సమ్మె కిందటి రోజు జరిగినప్పుడు కొత్త కండక్టర్లతో బస్సులు నడపగా, రాబడి రెట్టింపు కనిపించిందని, దీనినిబట్టి లోపం ఎక్కడవున్నదో తెలుస్తున్నదనికూడాఆయనఅన్నారు. యు.ఎన్.ఐ

అంధ్రోద్యమ చరిత్ర రచనకు సంసుం

రాష్ట్రప్రభుత్వంచే ఏర్పాటు

విజయవాడ, ఏప్రిల్ 9: ఆంధ్రోద్యమ చరిత్రను సేకరించి లిఖించుటకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నాడే విద్యాశాఖ యూజమాన్యమున ఈ క్రిందివారితో సంఘ మేర్పడబడినది: ఈ సంఘమునకు విద్యాశాఖామాత్యులు శ్రీ టి. వి. రాధులు అధ్యక్షులు. శ్రీ గుమ్మడిదల వెంకటసుబ్బారావు ఎడిటరు. సభ్యులు శ్రీయుతులు యం. ఆర్. ఆప్పారావు, డా. మారేమండ రామారావు, దేవులపల్లి రామానుజరావు, కాళోజీ నారాయణరావు, నండూరి రామచంద్రరావు, నప్పూరి రామాచార్యులు, శ్రీమతి కె. రామసుబ్బమ్మ. శ్రీ మల్లెం శ్రీరామమూర్తి, అసిస్టెంటు ఎడిటరు. ఈ సంఘ కార్యాలయము అమలాపురంలో వుండును. ఆదినుంచి భాషారాష్ట్ర సూత్రమున ఆంధ్రరాష్ట్రము, ఆంధ్రప్రదేశ్ ఏర్పడుటకు జరిగిన వివిధ ఉద్యమయత్నములు—ప్రజాందోళన, ఉమ్మడిమద్రాసు రాష్ట్రము నుండి రాష్ట్ర మేర్పడుట. హైదరాబాదు సంస్థాన విభజనతో ఆంధ్రప్రదేశ్ రూపొందుట మున్నగు విషయములలో సమగ్రచరిత్ర రచించుటకీసంఘ మేర్పడబడినది.

ఒక సంవత్సరంలోగా ఈ గ్రంథరచన పూర్తిగావాలెనని నిర్ణయించబడినది. ఇందుకై ప్రభుత్వము 10వేల రూపాయలను మంజూరు చేసినది.

—:o:—

లూథర్ కింగ్‌కు జోహార్లు

రాజమండ్రి, ఏప్రిల్ 7 రాజమండ్రిలోని కృష్ణారావుపేట యువ జనసంఘంవారు నిన్న సాయంత్రం వారి వీరేశలింగం విజ్ఞాన గ్రంథాలయంలో శ్రీ కోట్నాపు లక్ష్మణస్వామి అధ్యక్షతను సమావేశమై లూథర్ కింగ్ మృతి శాంతి ప్రేమికులకూ, అభ్యుదయ కాముకులకూ తీరని నష్టాన్ని కల్గించింది. ఆయనకు కృష్ణారావుపేట యువ జన సంఘం నిండు మనస్సుతో శ్రద్ధాంజలి ఘటిస్తున్నది" అని తీర్మానించారు. (స్వ. వి.)

హోటల్ పూర్ణా - విశాఖపట్టణం-2.

ఈ దిగువ పేర్కొన్న ఉద్యోగులకు ఈ యా శాఖలలో అనుభవము కలవారిని తక్షణమే నియమించడానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. కావలసిన కనీస వేతనము తెలుపుతూ దరఖాస్తులు పంపవలెను.

1. వంటవారు: ఉడుపి, ఆంధ్ర, చైనీస్, మొగలాయీ మాంస ఫలహారాలు ముస్తాబుగా తయారు చెయ్యగలవారు.

2. స్టీవార్డులు, బేరర్లు, లేడీ రిసెప్షనిస్టులు: దక్కని లాకర్షణీయమైన ఆస్తి, దీపాలక్ష్మి, అందము, ఆంగ్ల, భారతీయ, విదేశీ భాషలు ఎక్కువగా తెలిసిన వారికి ప్రాముఖ్య మివ్వబడును. ఇటీవల తీసిన ఫోటో కూడా పంపవలెను.

3. వంటవారు: అచ్చమైన ఆంధ్ర శాకాహార, మాంసాహార భోజన పదార్థాలు, దక్షిణాది ఫలహారాలు తయారు చెయ్యగలవారు.

మేనేజరు.

No matter what BALL PEN you use
BUT ALWAYS INSIST ON
CARAVAN
BALL POINT REFILLS



STANDARD SIZE BRASS AND PLASTIC REFILLS TO FIT ALL STANDARD SIZE BALL PENS
LARGE CAPACITY JOTTER REFILL TO FIT ALL PARKER AND CARAVAN JOTTER BALL PENS
SUPERSONIC BALL PEN REFILL (LARGE CAPACITY) TO FIT STANDARD SIZE, PILOT, MONT-BLANC, SHEAFFERS AND VARIOUS BALL PENS
Available in Black, Blue, Green & Red Colours
The only guaranteed refills that write upto the last drop
With Govt. of India National Test House Certificate
Also quality CARAVAN PENS for fault-free writing
ART-M.H.1-67
Sole Agents
MOTIRAM HARKRISHINLAL
223-Cutlery Bazar, BOMBAY-3
PHONE: 323551
Whole Sale Dept First floor,, 273, Abdul Rehman Street, Bombay

ఆంధ్రపత్రిక
కీలక సంవత్సరాది సంచిక

కవితలు :-
మట్టిపూర్తి—శ్రీ శనగన నరసింహస్వామి
ఉగాది గీతావళి—డాక్టర్ బోడ్డుపల్లి పురుషోత్తం
కీలక స్వాగతము—శ్రీ బెళ్లూరి శ్రీనివాసమూర్తి
ఉగాది—శ్రీ ఇంద్రగంటి భానుమూర్తి
కీలకపు రమ్మురమ్ము మమ్మేలుకొనగ—శ్రీ అయ్యగారి సీతారామమూర్తి
మలుపుతోటయము—శ్రీ రేవూరి సుబ్బారావు
పోకడ—రాకడ—శ్రీ తర్లా సత్యనారాయణ
ఇంద్రచాపము—శ్రీ చర్లుల కాళిదాసు
హాయ్‌చెప్పుల ప్రమాదగీతం—శ్రీ నిఖిలేశ్వర్
మహాకంభారవము—శ్రీ మోటూరి వేంకటరావు
ఆంధ్యం—శ్రీ వేగుంట మోహనప్రసాద్
రేపటి మజిలీ—శ్రీ పరిగి శాధాకృష్ణ
మహాగతము—శ్రీ చిట్టిప్రోలు కృష్ణమూర్తి
వ్యాసాలు :-
రామాయణ కథాగానము—అధ్యాత్మ రామాయణ విశిష్టత —కుమారి ఎం. ఎస్. జగదీ ప్రమీల బాయి
మంత్రకూటము—పరిసరములు—శ్రీ ముప్పిడి రవీంద్రారెడ్డి
కృష్ణశాస్త్రి కవిత్వము—శ్రీ రామమోహనరాయ్
నాలుగు స్వీయచరిత్రలు—శ్రీమతి పుల్లూరి ఉమ
కర్ణుడు—శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం
సర్వసంగత: కాంచనమూర్తి జయంతి—శ్రీ వి. సి. బాలకృష్ణశర్మ
పశ్చిమప్రాంతాలలో సుమేరుసంస్కృతి—శ్రీ జి. ఆర్. వర్మ
శ్రీనాథ సోమయాజి—శ్రీ టేకుమళ్ల కామేశ్వరరావు
నాటికలు :-
సుహృత్సాదాయము—శ్రీ వోరి నరసింహశాస్త్రి
సుప్రసిద్ధవిజయము—సంస్కృతమూలం :—శ్రీ ఇళిత్తూరు సుందరరాజకవి, అనువాదం :—శ్రీ విలిజిపూడి శేషశాస్త్రి
కథలు :-
తత్వజ్ఞుడు—శ్రీ 'కొలకలూరి'
మనిషి—రెండు—శ్రీ వాకాటి పాండురంగారావు
తిరస్కార చిత్రాలు :-
ముఖచిత్రం—కృష్ణుడు గోపిక—శ్రీ కె. రాజయ్య
నాట్యం—శ్రీమతి దామెర్ల సత్యవాణి
శ్రమజీవనులు—శ్రీ పి. టి. రెడ్డి
అమూర్తం—శ్రీమతి బి. కరుణారావు
ఆటబొమ్మలు—కీర్తిశేషులు శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి
అనుక్రమణం—శ్రీ సంవాద్‌బిన్ మొహమ్మద్
అహల్యా శాపవిమోచనం—శ్రీ కొండపల్లి శేషగిరిరావు
వెల: 3-00
రిజిస్టరు పోస్టులో పంపబడును అయితే రు. 1-25 అదనముగా.
మేనేజర్
ఆంధ్రపత్రిక

AEI
754A TLR
చెమటతో తడిసిన
చేతిరుమాలు వుండదు
అని ప్రకటించుచున్నది
!



పరిహారం:
AEI
పంకాలు



సొగసైన రూపు
దృఢమైన నిర్మాణం
AEI
ఎసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
హెడ్ ఆఫీస్: క్రౌన్ హౌస్, 13 రాజేంద్ర నాథ్ ముఖర్జీ రోడ్, కలకత్తా-1
బెంగుళూరు. భోపాల్. కోయంబత్తూరు. హైదరాబాద్. జలంధర్. కాన్పూర్. మద్రాస్. నాగపూర్. న్యూఢిల్లీ.

ఆంధ్రప్రదేశ్: సోల్ సెల్లింగ్ ఏజంట్లు: వి. శ్రీనివాసాచార్యులు & కంపెనీ హైదరాబాద్, 3465, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్—
డిస్ట్రిబ్యూటర్లు: శేఖర్ & రావు, కాన్వెంట్‌వీధి, విజయవాడ — కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కం., స్టేషన్‌రోడ్, ఏలూరు—సుందరరాజులు & కం, గాంధినగర్, కో—ఆపరేటివ్‌బ్యాంకువద్ద, నెల్లూరు — నాళం రాజారావు, రాజమండ్రి—మోటార్ & జనరల్ స్టోర్సు (సైకిళ్లు), బోర్డులి—కిసాన్ ఇంజనీరింగ్ కం., బి.ఎస్.టి.రోడ్, ఏలూరు—గాంధివిలాస్ స్టోర్సు, విజయనగరం—శ్రీ వెంకటరమణ ఎలెక్ట్రికల్స్, బోస్‌రోడ్, తెనాలి—శ్రీరామ మోటార్ & జనరల్ స్టోర్స్, గాంధిబజార్ అనంతపూర్—వీనస్ & కం, హైరోడ్ చిత్తూరు — దుర్గా ఎలెక్ట్రిక్ స్టోర్స్, 5—1—756. సుల్తాన్ బజార్ హైదరాబాద్—సుభాష్ ఎలెక్ట్రికల్స్, బషీర్‌బాగ్, హైదరాబాద్—వ్యాపి ట్రేడింగ్ కం., అబిడ్‌రోడ్, హైదరాబాద్—భారతి ఎలెక్ట్రిక్ కం., 26—15—9 మెయిన్‌రోడ్, విశాఖపట్నం—1.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: Sanibhi Prasad
Phone: Vijayawada 266 52 6.